


# విజయభాను





విశాఖపట్నం, ఆదివారం 10-09-2023 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 02 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ప్రపంచ జీవ ఇంధన కూటమి ఏర్పాటు..

### జీ20 సమ్మిట్‌లో మోదీ కీలక ప్రకటన

### జీ20 సమ్మిట్‌లో మోదీ నేమ్‌ప్లేట్‌పై 'భారత్' పేరు..




ఢిల్లీ : భారతదేశంలో ఢిల్లీ వేదికగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జీ20 సమావేశాల్లో భాగంగా ప్రధాని మోదీ మరో కీలక ప్రకటన చేశారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపేలా చొరవ తీసుకోవాలని పిలుపునిస్తూ.. ప్రపంచ జీవ ఇంధన కూటమిని ఏర్పాటు చేస్తున్నట్టు మోదీ ప్రకటించారు. జీవ ఇంధనాల విషయంలో అన్ని దేశాలు కలిసికట్టుగా పనిచేయడం తక్షణ అవసరం ఉందని అన్నారు. క్లీన్ ఫ్యూయల్‌ని ప్రోత్సాహించేందుకు.. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్‌లో 20 శాతం వరకు ఇథనాల్ మిశ్రమాన్ని కలపాలని తాము ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. ఒకవేళ ఇది కుదరకపోతే.. సరికొత్త ప్రత్యామ్నాయ మిశ్రమాన్ని అభివృద్ధి చేసేందుకు మనం ప్రయత్నించవచ్చన్నారు. అలా జరిగితే.. పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూనే, ఇంధన సరఫరాకు లోటు లేకుండా చూడటం సాధ్యమవుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పర్యావరణంలో మార్పులు సంభవిస్తున్న నేపథ్యంలో.. ఇంధన పరివర్తన సాధించడం 21వ శతాబ్దానికి అత్యంత కీలకమని చెప్పారు. సమ్మిళిత ఇంధన పరివర్తన కోసం ట్రిలియన్లకొద్దీ వ్యయం అవుతుందన్నారు. పర్యావరణం కోసం 100 బిలియన్ డాలర్లు వెచ్చించేందుకు తాము తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అభివృద్ధి చెందిన దేశాలు ప్రకటించాయని.. ఈ మేరకు అవి సానుకూల చొరవ తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని వెల్లడించారు. ఈ

తరువాయి 2లో..

## నంద్యాలలో హై టెన్షన్...

## చంద్రబాబు అరెస్ట్




- విజయవాడలోని ఏసీబీ కోర్టు వద్ద ఉద్రిక్తత..
- నేను తప్పు చేస్తే నడిరోడ్డులో ఉరేయండి..
- ఏ చట్ట ప్రకారం నన్ను అరెస్ట్ చేస్తారు?
- టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు



స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారు. తొలుత నంద్యాలలోని ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద ఆయన బస చేసిన బస్సు వద్దకు పోలీసులు చేరుకున్నారు. ఆయనతో మాట్లాడి అదుపులోకి తీసుకున్నారు.

వార్త 4లో..

### చంద్రబాబు అరెస్టుపై ఏపీ గవర్నర్ అసంతృప్తి..!



ఏపీ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఇప్పుడు సంచలనంగా మారింది. అయితే.. చంద్రబాబు అరెస్ట్‌పై

తరువాయి 2లో..

### ఆధారాలు లేకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారు..

### కక్షసాధింపు కోసమే కేసులు : పవన్ కళ్యాణ్



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించారు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్. ప్రాథమిక ఆధారాలు చూపకుండా

తరువాయి 2లో..

### చంద్రబాబు అరెస్ట్ కక్షసాధింపే..

### సీఎం జగన్ జీవిత లక్ష్యం అదే: నందమూరి బాలకృష్ణ




ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి ప్రతిపక్షనేతలపై కక్షసాధింపులకు పాల్పడే ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం

తరువాయి 2లో..

## స్కిల్ స్కామ్ మొత్తం చంద్రబాబు కనుసన్నల్లోనే..

### లోకేష్‌ను ప్రశ్నించాల్సి ఉంది : ఏపీ సీఐడీ

### టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై సీఐడీ ప్రకటన

అమరావతి : ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో ప్రధాన నిందితుడు చంద్రబాబు నాయుడ్ని అరెస్ట్ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ సీఐడీ ప్రకటించింది. నంద్యాలలో ఇవాళ ఉదయం ఆరుగంటలకు అరెస్ట్ చేశామన్నారు సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఆయన ప్రధాన నిందితుడని, కుట్రదారుడన్నారు. నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా షెల్ కంపెనీకి నిధులు మళ్లించారని.. ప్రభుత్వానికి రూ.371 కోట్లు నష్టం వచ్చింది అన్నారు. చంద్రబాబుకు అన్ని లావాదేవీల గురించి తెలుసని.. నిధుల దారి మళ్లింపునకు సంబంధించి చంద్రబాబును ప్రశ్నించాల్సి

తరువాయి 4లో..






### మంచి విద్య మెరుగైన భవిష్యత్తుకు

## పునాదిగా నిలుస్తుంది

- జీవితకాలం అభ్యాసకులుగా మారాల్సిన అవసరం ఉంది
- జ్ఞానం, అంత:దృష్టికి కలిగి ఉంటూ నైతికత జోడిరచాలి
- రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్
- అల్లూరి ఇంద్రకుమార్, కొలకలూరి ఇనాక్లకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం

### కన్నులపండుగలా ఏయూ స్నాతకోత్సవం నిర్వహణ




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** మంచి విద్య మెరుగైన భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఏయూ కట్టమంచి రామలింగా రెడ్డి స్నాతకోత్సవ మందిరం వేదికగా ఏయూ 87,88,89,90ల సంయుక్త స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిధి జి.ఎం రావుకి వర్సిటీ డాక్టర్ ఆఫ్ సైన్సు ప్రధానంచేసారు. అనంతరం డాక్టర్ ఆఫ్ లిటరేచర్ ఆచార్య కొలకలూరి ఇనాక్కి, డాక్టరాఫ్ సైన్సు అల్లూరి ఇంద్రకుమార్లకు ప్రధానం చేసారు. అనంతరం విశ్వవిద్యాలయ ఛాన్సలర్గా ఎస్.అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జ్ఞానం అంత:దృష్టి కలిగి ఉండటంతో పాటు దానిని నైతికతను జోడిస్తేనే దాని విలువ ద్విగుణీకృతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆల్బర్ట్ ఐన్స్టీన్ చెప్పిన మాటను ఉదహరిస్తూ ' జీవితకాల అభ్యాసకులుగా నిలవాలని, మీకు ఉండే అత్యంత విలువైన సంపద మీ మనస్సు, దీనిలో దేనిని నింపుతున్నామనేది ప్రధానం' అని అన్నారు. నేటి మీ ప్రయత్నం రేపటి ఫలితాలను ప్రభావితం చేస్తుందనే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. వ్యక్తులు తమ ప్రగతితో పాటు సమాజాభివృద్ధికి కృషిచేయాలన్నారు. విశ్వవిద్యాలయం అన్ని వర్గాల విద్యార్థులను స్వాగతించి స్థానం కల్పిస్తుందనారు. అట్టడుగు, దిగువ మధ్యతరగతి వారి మార్పుకు విద్య చోదక శక్తిగా నిలుస్తోంద న్నారు. సమాజంలో వెనుకబడిన వారి అవసరాలను పరిష్కరిస్తుందన్నారు.

ఈ ప్రక్రియలో విశ్వవిద్యాలయాల ఆచార్యులు తమ

తరువాయి 8లో..



## చంద్రాబాబు అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రాబాబునాయుడు ను గత అర్ధరాత్రి నంద్యాలలో అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరం. ఈ అరెస్టును సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా విచారణ జరపాలని సిపిఎం కోరుతున్నది. చందద్రాబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు దిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రాష్ట్రవ్యాపితంగా గృహ నిర్బంధం చేయడం, ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, ఆయన కుమారుడు లోకేష్‌ను అనుమతించకపోవడం అప్రజాస్వామికం. ఈ అరెస్టులను సిపిఎం ఖండిస్తున్నది. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నది.

## పాఠశాల లలో హెచ్‌ఆర్సీ క్లబ్బుల లీడర్‌లకు శిక్షణ కార్యక్రమం



రాజాం (విజయభాను న్యూస్) : పారా సంస్థ ఆధ్వర్యంలో రాజాం నియోజకవర్గంలో రాజాం మండలం సంతకవిటి మండలం లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న హెచ్‌ఆర్సీ హుమన్ రైట్స్ క్లబ్ లో ఉన్న బాల బాలికలు హెచ్ ఆర్ సి లీడర్స్ను రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ను రాజాం ఎంపీడీవో ఆఫీస్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం అయినది.

ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా రాజాం ఎంపీడీవో బి శంకర్ రావు గారు హాజరయ్యారు. ఎంపీడీవో గారు మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో బాలల హక్కులను కాపాడాలి అని పిల్లలకు పిలుపునిచ్చారు. ఈ ట్రైనింగ్ యొక్క పేరు %ాదీ% అంటే ఆఫీస్ బేరర్స్ ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యంగా చర్చించిన అంశాలు మానవ హక్కులచరిత్ర .మానవ హక్కులు. బాలల హక్కులు .పిల్లల యొక్క సమస్యల .కోసం పనిచేసే సంస్థలు గూర్చి వారు ఎవరెవరు ఉంటారు. ఏమేమి చేస్తారు అనే అంశాల పైన ఆటలు పాటల ద్వారా వీడియోస్ ద్వారా భాగస్వామ్య పద్ధతుల ద్వారా పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించడమైనది .ఇందులో ముఖ్యంగా స్టేట్ కోఆర్డినేటర్ టి రమేష్ గారు. ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎం ఆనంద్ గారు పిల్లలకు ఈ అంశాలను స్పష్టంగా తెలియజేశారు. రెండవ రోజు ట్రైనింగ్ లో భాగంగా బాలలకు ఉన్న హక్కులను వినియోగించుకొని వారికి ఉన్న సమస్యలను తమంతట తామే పరిష్కరించుకునే దిశగా వెళ్లడానికి గాను పిల్లలకు హెచ్‌ఆర్సీ క్లబ్ ఏర్పాటు చేసి పారా సంస్థ యొక్క ప్రాధాన్యతను ఈ ట్రైనింగ్ లో హెచ్‌ఆర్సీ క్లబ్ లో ఆవశ్యకతను. నిర్మాణం గూర్చి వివరంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి ఎల్ సంపత్ కుమారి గారు టీం మెంబెర్స్ ఎస్ కళ్యాణి గారు. అలాగే వివిధ పాఠశాల నుండి విచ్చేసిన గైడ్ టీచర్లు. ఉపాధ్యాయుని .ఉపాధ్యాయులు. ఈ మండలాల్లో ఉన్న 16 ఉన్నత పాఠశాల నుంచి 75 మంది పిల్లలు హాజరయ్యారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



రాజాం (విజయభాను న్యూస్) : ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా రాజాం, బొద్దాం గ్రామాలలో నాలుగవ రోజు పూజా కార్యక్రమాలు శనివారం జరిగాయి. వేడుకల ప్రాంగణం వద్ద త్రైతసిద్ధాంత భగవద్గీత గ్రంథం వున్న జ్ఞానాన్ని గ్రామ ప్రజలకు వివరిచారు. ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన 100 గ్రంథాలు ప్రదర్శనలో ఉంచారు. అనంతరం బొద్దాం గ్రామంలో ఊరు ఎరిగింపు కార్యక్రమం జరిగింది. సన్నాయి మేళాలతో, పిల్లల కోలాటంతో, "జైకృష్ణ-జైజై కృష్ణ"అంటూ ఆదేవాది దేవున్ని శ్రీకృష్ణ పరమాత్మని ఘనపరుచుకుంటూ శ్రీకృష్ణ ప్రతిమ పల్లకి ఊరు ఎరిగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాలలో గ్రామ పెద్దలు, పిల్లలతో పాటు ప్రబోధ సేవా సమితి బొద్దాం కమిటీ అధ్యక్షులు ముల్లు రామినాయుడు, కుప్పిలి గణపతిరావు, బట్నమోహనరావు, పట్నాన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజీ లో శ్రీనుబాబు ప్రతిభ

### - మాస్టర్ ఆఫ్ సైన్స్ లో పట్టా ప్రధానం



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవం శనివారం ఇక్కడ కట్టమంచి రామలింగారెడ్డి కాన్విక్షేషన్ హాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 2018, 20 సంవత్సరానికి గాను ఎం ఎస్ సి సైకాలజీ విభాగంలో పురుషుల కేటగిరీలో అత్యధిక మార్కులు పొందిన గంట్ల శ్రీనుబాబుకు మాస్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య పివిజిడి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానము చేశారు. ఈ కార్యక్రమంలోరిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ , రెక్టార్ సమత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ మహిళల కేటగిరీలో రాపాక సుష్మ ,అత్యధిక మార్కులు సాధించగా పురుషులకు కేటగిరీలో తనకు అత్యంత మార్కులు లభించడం సంతోషం కలిగించింది అన్నారు. స్నాతకోత్సవము లో పట్టా తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.

## పోలీసులు టీడీపీ నాయకుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు అమానుషం

భీమునిపట్నం: విజయభాను న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు తెలియజేస్తారని ఉద్దేశంతో హౌస్ అరెస్ట్ చేసే క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పట్ల పోలీసులు కిరాయి గుండాలను తలపించే విధంగా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారనీ భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ కోరాడ రాజబాబు అన్నారు. బాబు అరెస్టు కు నిరసనగా ఎక్కడ నిరసన కార్యక్రమాలు చెపడతామనే ఉద్దేశ్యం తో, సామాన్య పౌరుని హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ నోటీసులు ఇవ్వకుండా పోలీసులు ఇళ్లల్లోకి ప్రవేశించి దౌర్జన్యాలకు పాల్పడుతున్న తీరు అత్యంత అమానుషనీ ఆవేదన వ్యక్తంచేశారు. మన ఆంధ్ర రాష్ట్రంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగా న్ని అమలు చేయకుండా వైసిపి ప్రభుత్వం కనుసనల్లో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారనీ అన్నారు. అర్ధరాత్రి అరెస్టులు తప్పుడు కేసులు పెట్టి అమాయకులను కటకటాలు లెక్క పెట్టిస్తున్న ఈ పోలీసు వాళ్లు వైసిపి వాళ్ళకు పనిచేస్తున్నట్లు వ్యవహరిస్తున్నారనీ అన్నారు. ప్రజలను రక్షించడం కోసం పోలీసులు పనిచేయాలనీ, ఈ విధంగా ఇంట్లోకి ప్రవేశించి అరెస్ట్ లు చేయడం తగదనీ అన్నారు. రానున్నది రామరాజ్యం చంద్రన్న ప్రభుత్వం అని తెలుసుకొని ప్రవర్తిస్తే మంచిదని అలాగే రాష్ట్రంలో ప్రజా ప్రతినిధుల పట్ల పోలీసుల వ్యవహరిస్తున్న తీరు ఇంత దారుణంగా ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాలను కాలరాసే ఈ ప్రభుత్వానికి ప్రజలు తొందరలోనే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## 2 వ వార్డు కార్పోరేటర్ ఆధ్వర్యంలో రోడ్డు పై బైటాయింపు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తగరపువలస అంబేద్కర్ జంక్షన్ వద్ద జి.వి.యం.సి 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి రోడ్లపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.

ఈ నిరసన కార్యక్రమంలో జి.వి.యం.సి 2వ వార్డు నాయకులు చేట్ల రమణ (ఎక్స్ కౌన్సిలర్), బర్ల సూర్యనారాయణ, బర్ల రాయలు, చిల్ల అప్పలరెడ్డి (మాస్టర్), మద్దిల దేవుళ్ళు (ఎక్స్ కౌన్సిలర్), జీరు సత్యం, సరగడ గోపి, చిల్ల ఎర్రయ్య రెడ్డి, జీరు ఈశ్వరరావు, చిల్ల సూరి రెడ్డి, చిల్ల కొత్తయ్యరెడ్డి, చిల్ల శివారెడ్డి, చిల్ల కృష్ణ, రిక్క సత్యవతి, నీలాపు త్రనాదు, ఎరుసు రాంబాబు, పూతి రవికుమార్, బెల్లాన నూకరాజు, జోగ సన్యాసి రావు, నిద్రబిందు రాజు, బోర కనకరాజు, కొంద్ర కృష్ణ, సరగడ రమణ, బోయి పోతురాజు, కోనాడ నారాయణరావు, ఆశా రెడ్డి, వంక సత్యబాబు, ములగ సురేష్, డెక్కతి అప్పలరెడ్డి, నగిరెడ్ల హరీష్, గెడదాసీ సూరి బాబు, జీరు రాంబాబు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాబు అరెస్ట్ కు నిరసనగా సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

భీమునిపట్నం: విజయభానున్యూస్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తగరపువలస,భీమిలిలో శనివారం పలుచోట్ల నిరసనలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా భీమిలి నియోజవర్గ ఫస్ట్ జి వి ఎంసి టి డి పి నాయకులు ఆధ్వర్యంలో తగరపువలస లో జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనను తెలిపారు. జివిఎంసి పస్ట్ వార్డు యువ అధ్యక్షుడు గరే సదానంద ఆధ్వర్యంలో యువత సి.ఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా గరే సదానంద మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చంద్రబాబు పై కక్ష కట్టి ఈ అరెస్ట్ కు పాల్పడిందనీ అన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేస్తున్న రాబోయేది టీడీపీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పాల్గొన్నారు.

### అమ్మ నాన్న సేవాసంఘం ఆధ్వర్యంలో

## మెగా వైద్య శిబిరం

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : అమ్మానాన్న సేవా సంఘం ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అమ్మ నాన్న సేవా సంఘం వ్యవస్థాపకుడు కర్రి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . గుండె సమస్య ,కీళ్లు నొప్పులు సమస్యలతో బాధపడుతున్న వారికి విశాఖ కేర్ హాస్పిటల్ వైద్య బృందం వారిచే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఆదివారం ఉదయం 9.30 నుండి 4 వరకు స్థానిక హైస్కూలు లో డాక్టర్లతో అందుబాటులో ఉండి రోగులను పరీక్షించనున్నారని వెల్లడించారు .

# ప్రపంచ జీవ ఇంధన కూటమి ఏర్పాటు..

కూటమిలో జీ20 సభ్యులంతా భాగం కావాల్సిందిగా మోదీ ఆహ్వానించారు. ఈ సరికొత్త కూటమిలో అమెరికా, కెనడా, బ్రెజిల్‌తో పాటు 15కు పైగా దేశాలు చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాగా.. 2009లో నిర్వహించిన ఐక్యరాజ్య సమితి పర్యావరణ సదస్సులో పర్యావరణ మార్పులను ఎదుర్కోవడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏటా 100 బిలియన్ డాలర్లు చొప్పున 100 బిలియన్ డాలర్లు ఇస్తామని అభివృద్ధి చెందిన దేశాలు హామీ ఇచ్చాయి. కానీ.. ఆ హామీని అవి నిలబెట్టుకోలేకపోయాయి. ఇదిలావుండగా.. వ్యవసాయ ఉత్పత్తులు, సేంద్రీయ వ్యర్థాల ద్వారా తయారయ్యే ఇంధనాలను 'జీవ ఇంధనం' అంటారు. ఇథనాల్, బయోడీజిల్, బయోగ్యాస్ మొదలైనవి జీవ ఇంధనాలుగా ప్రాచుర్యం పొందాయి. వీటిని వాహనాలు, షిప్పింగ్, విమానయానం కోసం ఉపయోగించనున్నారు. జీవఇంధనంతో కర్బన ఉద్గారాల విడుదల చాలా తక్కువగా ఉంటుంది. స్థానికంగా సాగుచేసిన పంటలను జీవ ఇంధనం తయారీకి ఉపయోగిస్తే.. ఉపాధి అవకాశాలతో పాటు ఇంధన భద్రతకు తోడ్పడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

**జీ20 సమ్మిట్‌లో మోదీ నేమ్‌ప్లేట్‌పై 'భారత్' పేరు..**

మరోసారి తెరమీదకి ఇండియా VS భారత్ వివాదం

రాష్ట్రపతి భవనంలో జీ20 విందు ఆహ్వానాలపై 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కి బదులు 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించినప్పటి నుంచి.. దేశం పేరు మార్పుపై జాతీయంగా రగడ జరుగుతోంది. దేశం పేరు ఇండియా నుంచి భారత్‌గా మారే అవకాశాలు ఉన్నాయని.. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఈ తీర్మానం చేయొచ్చని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. చివరికి ఈ అంశంపై ఐక్యరాజ్య సమితి కూడా స్పందించింది. కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రక్రియ పూర్తి చేస్తే, ఐక్యరాజ్య సమితి రికార్డుల్లో ఇండియా పేరుని భారత్‌గా మారుస్తామని కూడా తెలిపింది. ఇలాంటి తరుణంలో.. జీ20 వేదికలో ప్రధాని నరేంద్ర మోదీ నేమ్‌ప్లేట్‌పై దేశం పేరును భారత్‌గా పేర్కొనడంతో, దేశం పేరును మారుస్తున్నారనే వాదనలకు మరింత బలం చేకూర్చినట్లయ్యింది. అటు.. విదేశీ ప్రతినిధులకు ఇచ్చిన జీ20 బుక్‌లెట్‌లోనూ భారత్, మదర్ ఆఫ్ డెమోక్రసీ అని కూడా ముద్రించారు. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగానే.. దేశం అధికారిక పేరు 'భారత్' అని బుక్‌లెట్‌లో స్పష్టం చేశారు. దీంతో.. ఇండియా భారత్ చర్చ మరోసారి తెరమీదకి వచ్చింది. దేశం పేరుని భారత్‌గా మార్చడం దాదాపు ఖాయమని అందరూ ఫిక్సైపోయారు. నెటిజన్లు సైతం.. ఇప్పటి నుంచే 'ఇండియా' పేరుని వాడకుండా, భారత్ అని రాస్తున్నారు. చాలామంది దేశం పేరుని భారత్‌గా మారిస్తేనే బాగుంటుందని అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. కానీ.. దేశం పేరుని భారత్‌గా మారిస్తే, గుర్తింపు కార్డులతో పాటు నోట్లపై ఉన్న 'ఇండియా' సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. అయినా.. రాజ్యాంగంలో ఇండియా, భారత్ పేర్లను దేశానికి వాడుకోవచ్చని ఉందని.. అలాంటప్పుడు ఈ కొత్త డ్రామా ఏంటని ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' సైతం నిలదీస్తోంది. మోదీ ప్రభుత్వం దేశ వారసత్వాన్ని నాశనం చేస్తున్నారని ఇండియా కూటమి ఆరోపణలు చేసింది. తమ ఇండియా కూటమిని చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందని, ఆ భయంతోనే దేశం పేరు మార్చాలని అనుకుంటోందని దుయ్యబట్టారు. ఈ విమర్శలకు బీజేపీ కూడా ధీటుగానే స్పందిస్తోంది. అయితే.. దేశం పేరుని భారత్‌గా మారుస్తున్నారనే విషయంపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం మాత్రం రాలేదు.

## చంద్రబాబు అరెస్టుపై ఏపీ గవర్నర్ అసంతృప్తి..!

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టు సమాచారం. మాట వరసకైనా సమాచారం ఇవ్వకపోవడంపై గవర్నర్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసేందుకు గవర్నర్‌ను సీఐడీ అధికారులు సంప్రదించలేదని తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును అరెస్టు చేయాలంటే అవినీతి నిరోధక చట్టం కింద గవర్నర్ అనుమతి తప్పనిసరి. అయితే.. అవినీతి నిరోధకర చట్టం-2018 సవరణల ప్రకారం.. ప్రజాప్రతినిధులు, అంతకుముందు సీఎంలు, మంత్రులుగా పనిచేసి వారెవరైనా.. అవినీతికి పాల్పడినట్టు ప్రభుత్వం దృష్టికి వస్తే.. అన్ని వివరాలతో నివేదిక తయారు చేసి దాన్ని గవర్నర్‌కు సమర్పించాలి. ఆ తర్వాత గవర్నర్‌ను నుంచి అనుమతి వచ్చిన తర్వాతే విచారణ చేపట్టాల్సి ఉంటుంది. కానీ... ఈ రోజు చంద్రబాబు అరెస్టు విషయంలో మాత్రం గవర్నర్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. మీడియాలో వచ్చిన వార్తల ద్వారానే గవర్నర్ తెలుసుకోవాల్సి వచ్చిందని సమాచారం. ఇదిలా ఉంటే.. ఇక చంద్రబాబు అరెస్టు చెల్లనే చెల్లదంటూ పలువురు మాజీ అధికారులు చెప్పటం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం, దర్యాప్తు చేపట్టడం చట్టవిరుద్ధమని సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ(సి) ప్రకారం గవర్నర్ అనుమతి కచ్చితంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ గవర్నర్ అనుమతి తీసుకుని ఉంటే మాత్రం.. ఆ పత్రాలు చూపించాల్సి ఉంటుందన్నారు. గవర్నర్ అనుమతి లేకపోతే దర్యాప్తు చెల్లదని స్పష్టం చేశారు. గవర్నర్ అనుమతి లేకుండా అదుపులోకి తీసుకుంటే.. అది కచ్చితంగా అక్రమ నిర్బంధమే అవుతుందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలా చేస్తే.. సదరు అధికారులపై చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయని నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు.

## చంద్రబాబు అరెస్ట్ కక్షసాధింపే..

అన్నారు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. తాను 16 నెలలు జైల్లో ఉన్నాను, చంద్రబాబు నాయుడుని 16 నిమిషాలైన జైల్లో పెట్టాలన్నదే తన జీవిత లక్ష్యమన్నట్టు జగన్ కక్షసాధిస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని ఏ చట్టం ప్రకారం అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. స్కిల్ డెవలెప్ మెంట్ పెద్ద కుంభకోణమని ప్రచారం తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఇది కావాలని రాజకీయ కక్షతో చేస్తున్న కుట్ర అన్నారు. 19.12.2021 లో ఎఫ్ ఐఆర్ నమోదైంది, నిజంగా అవినీతి జరిగి ఉంటే ఇంతవరకు ఎందుకు చార్జ్ సీటు చేయలేదని ప్రశ్నించారు. డిజైన్ టెక్ సంస్థ అకౌంట్లు ఫ్రీజ్ చేసి నిధులు స్తంభించేసినపుడు కోర్టు చివాట్లు పెట్టి ఆ డబ్బు నేరానికి సంభందించింది కాదని ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా? అన్నారు. 2.13 లక్షల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని.. దీనిని కుంభకోణం అని ఏ విధంగా అంటారని స్వయంగా హై కోర్టు చెప్పలేదా అన్నారు. మళ్లీ తప్పుల మీద తప్పుల చేసి కోర్టుల చేత ఎందుకు తిట్లు తింటారన్నారు. జగన్ సీఎం అయ్యాక అన్నం తినటం మానేసి కోర్టుల చేత చివాట్లు తింటున్నారని ఎద్దేవా చేశారు. ఎలాంటి అవినీతి లేని కేసులో రాజకీయ కుట్రతోనే చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేశారని.. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదు, దీనిపై న్యాయపోరాటం చేస్తాం.. ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామన్నారు.

## ఆధారాలు లేకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారు..

అరెస్టు చేశారని.. జగన్ రాజకీయ కక్ష సాధింపు చర్యతోనే ఈ అరెస్ట్ జరిగిందన్నారు. ఏ తప్పు చేయని నాయకులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని..రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి పట్ల పోలీసుల తీరు దారుణంగా ఉందని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని.. కనీసం తమ నాయకుడికి మద్దతు తెలిపేందుకు టీడీపీ నేతలకు కూడా బయటకు రానివ్వడం లేదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు పవన్. శాంతిభద్రతలను కాపాడాల్సింది పోలీసులు అని.. అసలు శాంతిభద్రతలకు, వైసీపీకి సంబంధం ఏంటని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో అరాచకాలు జరుగుతుంది వైఎస్సార్‌సీపీ వల్లేనని అన్నారు. గతంలో తన విశాఖ పర్యటన సందర్భంలో కూడా తమపట్ల ఇదేవిధంగా ప్రవర్తించారన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నించడం తప్పా అని జనసేనాని ప్రశ్నించారు. టీడీపీ నేతలు, చంద్రబాబు అనుచరులు ఇళ్ల నుంచి బయటకు రాకూడదంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు అక్రమాలు చేయవచ్చు, దోపిడీలు చేయవచ్చు.. జైళ్లలో మగ్గిపోవచ్చు.. విదేశాలకు వెళ్లొచ్చన్నారు. చంద్రబాబుపై పెట్టింది తప్పుడు కేసులేనని.. ఇలాంటి చర్యలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సింది పోలీసులు కదా?అరాచకాలు జరుగుతున్నది వైఎస్సార్‌సీపీ వల్లే కదా అన్నారు. చంద్రబాబుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని.. ఆయన త్వరగా బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

# న్యాయవాది పైడి వాసమ్మ కు అరుదైన గౌరవం

**- అంబేద్కర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలిగా నియామకం**
**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలిగా ప్రముఖ న్యాయవాది, సంఘ సేవకురాలు పైడి వాసమ్మ భర్త సింగూరు మోహన్ రావు,(మాజీ జ్యుడీషియల్) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు పరిశ్రమ,వాణిజ్య ,ప్రజా జీవితం,సంఘ సేవలు అందిస్తున్న నలుగురు సభ్యులను పాలకమండలి లో చోటు కల్పిస్తారు. ఈ నేపథ్యంలో న్యాయవృత్తిలో అందించిన సేవలకు, సంఘ సేవకురాలైన పైడి వాసమ్మ వైఫ్/ ఆఫ్ సింగూరు మోహన్ రావు ని పాలకమండలి లో చోటు కల్పించడం విశేషం.ఈ పదవి మూడేళ్లు కొనసాగుతుందని ఆమె చెప్పారు.

## శివుని పట్లభక్తని చాటుకున్న కేసారపు

శివుని ఆలయ మండపం నిర్మాణానికి 30,116విరాళం



పరవాడ:- పరవాడ మండలం కలపాక పంచాయతీ స్వయంవరం గ్రామంలో గల శివుని ఆలయానికి గల మండపం నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బోండా కనకారావు శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందే.. దీంట్లో భాగంగా శనివారం శివుని ఆలయానికి ముందుగా ఉన్న మండపం నిర్మాణానికి కేసరపు శ్రీను రమేష్, లక్ష్మి, కిరణ్, లారీ ట్రాన్స్పోర్ట్ గాజువాక తమ వంతు సాయంగా 30 వేల 116 రూపాయలు విరాళం అందజేసి శివుని పట్ల భక్తిని చాటుకున్నారు.

శివుని ఆలయం మండపం నిర్మానాన్నికి తమ వంతు ఆర్థికంగా సహాయం చేసినా

కేసారపు శ్రీనురమేష్, లక్ష్మి, కిరణ్ లారీ ట్రాన్స్పోర్ట్ వారికీ ప్రతేక కృతజ్ఞతలు తెలియ పరచారు.

ఈకార్యక్రమంలో గోకాడ జానకిరామ్ వ్యవసాయ చైర్మన్. గంగిరెడ్ల మోహన్ రావు బూత్ కన్వీనరు. సాలాపు మహేష్ వాలంటరీ ఎర్ర రోహిత్ కుమార్త తదిరులు పాలు గున్నారు..


## భారతదేశం ఒక్కటే – భారతీయులందరం ఒక్కటే

బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : భారతదేశం ఒక్కటే – భారతీయులందరం ఒక్కటే అనే నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు (బిజెపి నాయుడు) అన్నారు . శనివారం మడుతూరు గ్రామంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా ఆయన బిజెపి నాయకులుతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి మట్టిని సేకరించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి వెళ్లి మట్టిని సేకరించి ఢిల్లీకి చేర్చుతామన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేరుగు కాసుబాబు , పల్లి రాజుబాబు , తిమ్మపాత్రుని గోవిందరావు , శనివాడ రాంబాబు , మల్లి శ్రీను , కరణం శ్రీను , శ్రీరాములు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భీమిలిలో టీడీపీ నాయకులు అరెస్ట్



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ కు నిరసన తెలపకుండా అడ్డుకోవడానికి భీమునిపట్నం టిడిపి ముఖ్య నాయకులు డిఎఎన్ రాజు, గంటా నూకరాజు,గాడు అప్పలనాయుడు, పిట్ట సురేష్, కోరాడ రమణ, తమ్మిన సూరిబాబు, బడిగింటి నీలకంఠం, పాసి నర్సింగరావు, గరికిన కింగ్, కనకల అప్పలనాయుడు, బోని సురేష్, కొక్కిరి అప్పన్న లను అరెస్ట్ చేసి బీమిలి పోలీసుస్టేషన్ కు తీసుకుని వెళ్ళారు. అయితే టిడిపి నాయకులు చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ పోలీస్ స్టేషన్ లోనే నల్ల బ్యాడ్జిలతో తమ నిరసన తెలియజేసారు. వైసిపి నాయకులు చేసిన లిక్కర్ స్కాం బయటపడుతుందనే భయం తో చంద్రబాబు ని అరెస్ట్ చేసి ప్రజల దృష్టి మల్లించే ప్రయత్నమేనని అన్నారు. ప్రభుత్వం పని చేస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి చేసే దుర్మార్గాల్ని లెక్కిస్తున్నారని, వారికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని టీడీపీ నాయకులు అన్నారు.

# మన్యంలో మాతృభూమి సేవా సంస్థ సేవలు విస్తృతం

**గిరిజనులకు సేవలందించటం సంతృప్తి దాయకం : ఇప్పలవలస గోపాలరావు**




అనంతగిరి, విజయభాను న్యూస్, అల్లూరి జిల్లా : సెప్టెంబర్ 9బీమండలంలోని వాలసి పంచాయతీ పుట్టపాడు గ్రామంలో గల పరిసర ప్రాంతాలలో మాతృభూమి సేవా సంస్థ తరపున సాగర దుర్గ, సింహాద్రి ఆసుపత్రి యజమాని డి గోపాలకృష్ణ సహకారంతో డముకు గ్రామీణ వైద్యులు కరకవలస నగేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది.

ఈ కార్యక్రమానికి స్థానిక వాలసి సర్పంచ్ సన్యాసిరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ మాతృభూమి సేవ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి స్పందన బాగుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారాన్నారు. దీర్ఘకాలిక రోగులకూ చికిత్స చేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి పంచాయతీ ప్రజలు మండల ప్రజలు కార్యకర్తలు ఎప్పుడు చేయూత అందిస్తామని పేర్కొన్నారు.

మాతృభూమి వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సేవలు అందించటం తమ అదృష్టం అని తామెప్పుడు గిరిజన ప్రాంతంలో సేవలందించుటకు ముందుగా ఉంటామని తెలియజేశారు. 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి నెల రోజులకు సరిపడ్డ వైద్య సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో సాగర్ దుర్గ, సింహాద్రి హాస్పిటల్ నుండి డాక్టర్ శుభాకారం ,హాస్పిటల్ మేనజర్ పిళ్ళా హరీష్ బాబు, కోసూరు రమణ, పూజిత (జి ఎన్ ఎం) పార్వతి( జీఎన్ఎం) శోభ (ఫార్మసిస్ట్) అగూరు మధు, భవాని శంకర్. నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రామ్మూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాబు అరెస్టుపై తమ్ముళ్లు ఆగ్రహం



మధురవాడ (విజయభాను న్యూస్) : స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఆ పార్టీ శ్రేణుల్లో కలవరం రేపింది, అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ నిరసనలకు దిగి అరెస్టును ఖండించారు. మహా విశాఖ జోన్ 2 పరిధి స్థానిక మధురవాడ టీడీపీ నాయకులు. చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నిస్తూ జాతీయ రహదారిపై తమ నిరసనను వ్యక్తం చేశారు. చంద్రబాబును అరెస్టు చేసిన వెంటనే ప్లాన్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులను అరెస్టు చేశారని ఈ నేపథ్యంలోనే స్థానిక టీడీపీ నాయకులు మొళ్ళ లక్ష్మణ రావు, పిళ్ళా వెంకటరావు, దాసరి శ్రీనివాస్, గొల్లంగి ఆనందబాబు,బోయి వెంకట రమణ, చెట్టుపల్లి గోపి తదితరులను ముందుస్తు చర్యలలో భాగంగా పీఎంపాలెం పోలీసులు తెల్లవారుజామునే అదుపులోకి తీసుకున్నారు. కేవలం వ్యక్తిగత కక్షతో ఇంతటి దారుణాలకు వడిగడుతున్నరని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని మండిపడ్డారు. జగన్ కళ్లలో ఆనందం కోసమే చంద్రబాబును అరెస్ట్ చేశారని విమర్శించారు. సంబంధం లేని కేసుల్లో చంద్రబాబును ఇరికించారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లో పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్, ఆరోవార్డు బి.సి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, ఆరో వార్డు కార్యదర్శి పోలిశెట్టి నాగేశ్వరరావు, నాగోతి సూర్య



పాడిరైతులకు అందుబాటులో హెరిటేజ్ సేవలు

రీజినల్ మేనేజర్ పి నాగ అప్పారావు

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతులకు అందుబాటులో సేవలు అందించేందుకు హెరిటేజ్ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డెయిరీ రీజనల్ మేనేజర్ పి నాగ అప్పారావు అన్నారు . శనివారం మండలంలో భోగాపురం గ్రామంలో హెరిటేజ్ నూతన పాల సేకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధి కోసం హెరిటేజ్ డెయిరీ పాటుపడుతుందన్నారు . పాడిపశువుల కృత్రిమ గర్భధారణకు రూ. 50 , ఆడ పెయ్యి పుట్టేందుకు 500 రూపాయలకే సేవలందిస్తున్నట్లు తెలిపారు . మేలుజాతి పశువులు కొనుగోలు కోసం15 లక్షల వరకు రుణాలు పంపిణీ చేస్తామన్నారు . పాడి రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షలు , సహజ మరణం అయితే రూ. 50,000 అందిస్తున్నామన్నారు . అనంతరం మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ అన్ని డెయిరీల కంటే పాలుకు అధిక రేటు చెల్లిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో రుత్తల రమణారావు , లాలం ప్రసాద్ , కూండ్రపు తాతబాబు ,

## ఉచితంగా రొమ్ము, గర్భాశయం పరీక్షలు

భీమునిపట్నం విజయభాను న్యూస్. : స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో , వికాస్ తరంగినిఆరోగ్య వికాస్ వారిజ వారి సహకారంతో తేదీ శనివారం మండలం లోని మంగమారి పేట జంక్షన్ వద్ద మహిళలకు ఉచితముగా రొమ్ము, గర్భాశయ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా వైద్యులు అంకాలజిస్ట్ డా. లీలా, జ్యోతి సుమారు 105 మంది మహిళలకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి ఉచితముగా మందులు కూడా ఇవ్వడం జరిగిందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, , కలిగొట్ల వెంకట భానోజీరావు, కలిగొట్ల శ్రీనివాసరావు,జివిఎంసి 4 వ వార్డ్ కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, మంగమారిపేట గ్రామ పెద్దలు అచ్చుతరావు,మహిళా వికాస్ తరంగిని కో ఆర్డినేటర్ డా. లత , వికాస్ తరంగిని డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ వర్మ,రామానుజం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ నాయకులు ముందస్తు అరెస్టు



సాలూరు విజయ భాను న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ1 ముద్దాయిగా చేర్చి రాష్ట్ర ప్రభుత్వం నంద్యాలలో అరెస్ట్ చేశారు. దానిని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. అందులో భాగంగా టిడిపి పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జి గుమ్మడి సంధ్యారాణి, మరియు టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ పి భంజ్ దేవ్ ని గృహ నిర్బంధం చేశారు.పట్టణ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి) కార్యదర్శి కొనిసి వేణుగోపాలరావు (చిన్ని) మాజీ కో అపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కూనిశెట్టి భీమారావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పప్పల మోహనరావు, తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ అల్లు అప్పయ్యమ్మ , నాయకులు బలగ పైడిరాజు, చంద్రరావు, వెంకట్రావు, తదితర నాయకులను పోలీసు వారు ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. అలాగే టౌన్ స్టేషన్ సీఐ శ్రీనివాసరావు టిడిపి పార్టీ అధ్యక్ష, కార్యదర్శి, నిమ్మాది తిరుపతిరావు,కొనిసి వేణుగోపాలరావు, పార్టీ నాయకులు పప్పల మోహన్ రావు లను ముందుగా అరెస్టులు చేసినట్టు తెలిపారు. టిడిపి పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేసి స్టేషన్ ముందు నేల కూర్చుని ధర్నా నిర్వహించారు.



## పాడిరైతులకు అందుబాటులో హెరిటేజ్ సేవలు

**రీజినల్ మేనేజర్ పి నాగ అప్పారావు**



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతులకు అందుబాటులో సేవలు అందించేందుకు హెరిటేజ్ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డెయిరీ రీజనల్ మేనేజర్ పి నాగ అప్పారావు అన్నారు . శనివారం మండలంలో భోగాపురం గ్రామంలో హెరిటేజ్ నూతన పాల సేకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధి కోసం హెరిటేజ్ డెయిరీ పాటుపడుతుందన్నారు . పాడిపశువుల కృత్రిమ గర్భధారణకు రూ. 50 , ఆడ పెయ్యి పుట్టేందుకు 500 రూపాయలకే సేవలందిస్తున్నట్లు తెలిపారు . మేలుజాతి పశువులు కొనుగోలు కోసం15 లక్షల వరకు రుణాలు పంపిణీ చేస్తామన్నారు . పాడి రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షలు , సహజ మరణం అయితే రూ. 50,000 అందిస్తున్నామన్నారు . అనంతరం మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ అన్ని డెయిరీల కంటే పాలుకు అధిక రేటు చెల్లిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో రుత్తల రమణారావు , లాలం ప్రసాద్ , కూండ్రపు తాతబాబు , కూండ్రపు వెంకట్రావు , లాలం సంజీవరావు , లాలం సతీష్ ఈశ్వరరావు తదితర పాడిరైతులు పాల్గొన్నారు .

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో వైసీపీ శ్రేణులు

పరవాడ : శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా రావాడ పంచాయతీ బొట్టవానిపాలెం గ్రామంలో పరవాడ మండలం వైసీపీ, అధ్యక్షులు కోన రామారావు , ఎక్స్ ఎంపీటీసీ కావాలి రాజు, పరవాడ మండలం ఎక్స్ సోషల్ మీడియా ఇన్చార్జ్ పళ్ళ గోవిందు , రేఖా రామారావు, కారుకొండనాని, బాబు, కొర్ని కృష్ణ తదితరుల వైసీపీ శ్రేణులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ కమిటీ పెద్దలు గ్రామ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆసియాన్ డిక్లరేషన్

పరస్పర సహకారం, శాంతి, సుహృద్భావ సందేశంతో ముందుకు సాగాలని ఇండోనేషియాలోని జకార్తాలో నిర్వహించిన 43వ ఆగ్నేయాసియా దేశాల కూటమి (ఆసియాన్) సదస్సు ఇచ్చిన పిలుపు ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ఎంతో ప్రాధాన్యత కలిగివుంది. చైనా ఎదుగుదలను ఓర్వలేని అమెరికా, దాని తైనాతీలు దక్షిణ చైనా సముద్ర వివాదాన్ని రాజేసేందుకు, చైనాకు వ్యతిరేకంగా ఆసియాన్ దేశాలను ఉసిగొల్పాలని చూశాయి. చైనా ఏమాత్రం నిగ్రహం కోల్పోకుండా చాలా పరిణితితో వ్యవహరించింది. ఆసియాన్ సదస్సుకు హాజరైన చైనా ప్రధానమంత్రి లీ కియాంగ్ ఆగ్నేయాసియా దేశాలతో సోదర సంబంధాలను పెంపొందించుకునేందుకు స్నేహ హస్తం చాచారు. మూడు రోజుల స్వల్ప వ్యవధిలోనే ఆసియాన్ భాగస్వామ్య దేశాలు 12 సదస్సులు నిర్వహించడం, 90 దార్శనిక పత్రాలు రూపొందించడం, పలు ఒప్పందాలు చేసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. సవాళ్లను అవకాశాలుగా, ప్రతికూల పరిస్థితులను సహకార సాధనాలుగా, వెలివేతలను సమీకృతంగా, విభేదాలను ఐక్యతగా మలచుకోవాలన్న ఇండోనేషియా అధ్యక్షులు జోకో విడోడో మాటలు ఆసియాన్ ఉదాత్త ఆశయాలకు దర్పణం పట్టాయి.

వాస్తవానికి దక్షిణ చైనా సముద్రం అంశాన్ని తురుపుముక్కగా చేసుకుని ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టాలని చూసిన అమెరికాకు భంగపాటు తప్పలేదు. చైనాకు అనుకూలంగా సభ్య దేశాలు వ్యవహరించడం అగ్రరాజ్యానికి మింగుడు పడటం లేదు. కొత్తగా పొడచూపుతున్న పరిస్థితులను, సవాళ్లను అధిగమించి ప్రాంతీయ శాంతి, సుస్థిరత, సౌభాగ్యాలను పెంపొందించేందుకు తన వంతు సహకారం అందించేందుకు సిద్ధమని ఆసియాన్ సదస్సులో చైనా ఉద్ఘాటించింది. ఈ సదస్సు ఆసియాన్ భాగస్వామ్యపక్ష దేశాల ఎజెండాకే పరిమితం కాకుండా ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులను, సవాళ్లపైనా దృష్టి సారించింది. ఈ కూటమి సభ్యులే కాకుండా చర్చల భాగస్వాములుగా ఉన్న చైనా, అమెరికా, రష్యా, జపాన్, ఇండియా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలను ఒక ఛత్రం కిందకు తీసుకురావడంలో ఈ సదస్సు విజయవంతమైందనే చెప్పాలి.

ఆసియాకు వెలుపల ఉన్న దేశంగా అమెరికా ఈ ప్రాంత దేశాల మధ్య తంపులు పెట్టడానికి యత్నిస్తే.. పొరుగుదేశంగా చైనా ఆసియాన్ దీర్ఘకాల అభివృద్ధి, సుస్థిరత సాధనకు కృషి సల్పిందని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షులు జో బైడెన్ స్థానంలో హాజరైన ఉపాధ్యక్షురాలు, ఆసియా సంతతికి చెందిన కమలా హారిస్ ఆసియాన్ దేశాలను విడదీసి వేరు కుంపట్లు పెట్టేందుకు ముమ్మరంగా లాబీయింగ్ చేశారు. ఇండో పసిఫిక్ వ్యూహం, ఆకస్, క్వాడ్ కూటములతో చైనాను ఒంటరిపాటు చేయాలని చూస్తున్న అమెరికా, జకార్తాలోనూ అదే ట్రిక్కులు ప్రయోగించాలని చూసింది. ఫిలిప్పీన్స్ వంటి దేశాలు దక్షిణ చైనా సముద్ర దీవుల విషయంలో వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని, ఇందులో ఎవరి జోక్యం అవసరం లేదని తేల్చి చెప్పింది. సహకార బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడం ద్వారా 'కొత్త ప్రచ్ఛన్న యుద్ధాల'ను నివారించాలన్న చైనా పిలుపును ఈ సదస్సు ఆమోదించింది. ఆసియాన్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరై స్వేచ్ఛ, పారదర్శకలతో కూడిన ఇండో పసిఫిక్ ప్రాంతంగా పురోగమించాలని ఆకాంక్షించారు. అనుసంధానత, వాణిజ్యం నుండి డిజిటల్ పరివర్తన వరకు వివిధ రంగాల్లో తీసుకోవాల్సిన 12 అంశాలను ఆయన ప్రతిపాదించారు. ఒకవైపు అమెరికాకు మోకరిల్లుతూ మరోవైపు బహుళ ధ్రువ ప్రపంచం గురించి మాట్లాడడం మోడీ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. ఏదేమైనా వాతావరణ మార్పులపై ప్రాంతీయ కర్బన ఉద్గారాల తగ్గింపుతో సహా పలు ఒడంబడికలపై సదస్సు ఏకాభిప్రాయానికి రావడం ముదావహం. మయన్మార్‌లో నాలుగు వేల మందిని చంపి, వేలాది మందిని నిర్బంధించిన సైనిక ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా 2021లో ఆసియాన్ ఆమోదించిన అయిదు అంశాల తీర్మానం అమలులో ఎలాంటి పురోగతి సాధించలేకపోయామని సదస్సు అంగీకరించింది. వైఫల్యాన్ని అంగీకరించడంతోనే ఆగిపోకుండా మయన్మార్‌లో శాంతి, సుస్థిరతకు రోడ్ మ్యాప్‌తో ముందుకు రావాల్సిన అవసరముంది. ఆగ్నేయాసియా శాంతి, సుస్థిరత కోసం కూటమిలోని దేశాలన్నీ మరింత సహకారంతో ముందుకు సాగాలి.

# నంద్యాలలో హై టెన్షన్.. చంద్రబాబు అరెస్టు

నంద్యాల, (విజయభాను న్యూస్) : స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారు. తొలుత నంద్యాలలోని ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద ఆయన బస చేసిన బస్సు వద్దకు పోలీసులు చేరుకున్నారు. ఆయనతో మాట్లాడి అదుపులోకి తీసుకున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి చంద్రబాబును అరెస్టు చేసినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. ఆయన కాన్వారులోనే ఎన్ఎస్‌జీ భద్రతతో విజయవాడ తరలిస్తున్నట్లు తెలిపారు. అరెస్టుకు సంబంధించిన పత్రాలపై చంద్రబాబు సంతకం చేశారు. విజయవాడలోని ఏసీబీ కోర్టులో చంద్రబాబును హాజరుపరిచే అవకాశం ఉంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. నాహక్కులు ఎందుకు ఉల్లంఘిస్తున్నారని ప్రశ్నించారు. నేను తప్పు చేస్తే నడిరోడ్డులో ఉరేయండి అని చంద్రబాబు అన్నారు. ఏ చట్టప్రకారం నన్ను అరెస్టు చేస్తారు చంద్రబాబు ప్రశ్నించారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా ఎలా అదుపులోకి తీసుకుంటారన్నారు.

అయితే హైకోర్టుకు ప్రాథమిక ఆధారాలు ఇచ్చామని పోలీసులు తెలిపారు. మరోవైపు చంద్రబాబు తరఫున న్యాయవాదులు పోలీసులతో వాదిస్తున్నారు. ఆధారాలు చూపించాలని అడిగారు. రిమాండ్ రిపోర్టులో అన్నీ ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఎఫ్ఐఆర్ ఇస్తామన్నారు. అయితే ప్రాథమిక ఆధారాలు చూపించాల్సిందేనని న్యాయవాదులు పట్టుబట్టారు. సూపర్‌వైజర్ ఆఫీసర్ రావాల్సిన అధికారం ఏముందని చంద్రబాబు పోలీసులను ప్రశ్నించారు. మరోవైపు మీడియాను పోలీసులు దూరంగా పంపించివేశారు. పోలీసులతో న్యాయవాదులు చర్చిస్తున్నారు. అరెస్టు పత్రాలను వారు పరిశీలించారు. అయితే కొన్ని గంటల్లో అన్ని పత్రాలు ఇస్తామని పోలీసులు తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదని న్యాయవాదులు ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ పేరు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని ఈ సందర్భంగా తెదేపా అధినేత పోలీసులను ప్రశ్నించారు. తనని అరెస్టు చేసే ముందు ఆ పత్రాలను ఇవ్వాలని అన్నారు. అయితే అరెస్టు చేశాక తగిన పత్రాలు ఇస్తామని పోలీసులు పేర్కొంటున్నారు. దేని గురించి అరెస్టు చేస్తారనే అడిగే హక్కు సామాన్యులకు కూడా ఉందని చంద్రబాబు అన్నారు. అరెస్టు నోటీసులు ఇచ్చామని పోలీసులు చెబుతున్నారు. డీకే బసు కేసు ప్రకారం వ్యవహరించామని పోలీసులు చెబుతున్నారు. 24 గంటల్లో అరెస్టుకు కారణాలతో కూడిన పత్రాలు ఇస్తామని పోలీసులు చెబుతున్నారు.

అంతకుముందు చంద్రబాబు బస చేసిన ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేస్తారని పుకార్లు రావడంతో నంద్యాల, కర్నూలు జిల్లాల ముఖ్యనాయకులు చంద్రబాబు బసచేసిన నంద్యాల ఆర్‌కె ఫంక్షన్‌హాలుకు చేరుకున్నారు. ఇటీవల ఆయనకు ఐటి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో తనను అరెస్టు చేసే అవకాశం ఉందని చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. శుక్రవారం నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబు బహిరంగసభ అనంతరం ఆరెకె ఫంక్షన్‌హాలులో బసచేస్తున్నారు. ఈ వార్త తెలిసిన నాయకులు, మీడియా ప్రతినిధులు అంతా అక్కడే ఉన్నారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, టిడిపి కర్నూలు, నంద్యాల జిల్లాల ముఖ్య నాయకులు వచ్చారు. తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో అరెస్టు చేస్తారనే సమాచారం వచ్చిందని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌గౌడ్ మీడియా తో మాట్లాడు తూ చెప్పారు. మానాయకుడిని అరెస్టు చేస్తే ఊరుకోమని తామంతా అడ్డుకుంటామని ఆయన తెలిపారు. అవినీతిపరుడైన వైఎస్.జగన్‌ను అరెస్టు చేస్తే అడ్డుకున్నారని మానాయకుడిని అరెస్టు చేస్తే తామెలా ఊరుకుంటామని అన్నారు. భారీఎత్తున కార్యకర్తలను రప్పిస్తున్నారు. ఇప్పటికే పలువురు ఆర్‌కె ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు.

**విజయవాడలోని ఏసీబీ కోర్టు వద్ద ఉద్రిక్తత..**

టిడిపి అధినేత చంద్రబాబును ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్న నేపథ్యంలో విజయవాడలోని సిటీ కోర్టు కాంప్లెక్స్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు అరెస్టుపై భగ్గుమన్న టిడిపి మహిళా కార్యకర్తలు అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు వైపు రహదారుల్లో వెళ్లేవారిని తనిఖీ చేయడంతో పాటు ఆ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. వైద్య పరీక్షల అనంతరం చంద్రబాబును ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు సమాచారం.

అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు కఅష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి టిడిపి శ్రేణులు విజయవాడకు భారీగా తరలివస్తున్నారు.

ఇప్పటికే నారా లోకేశ్ రాజోలు నుంచి ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. విజయవాడ ఏసీబీ కోర్టులో చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించనున్నారు. ఇప్పటికే ఆయన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు.

# స్కిల్ స్కామ్ మొత్తం చంద్రబాబు కనుసన్నల్లోనే..

ఉందన్నారు. చంద్రబాబును కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సిందే అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో రూ.550 కోట్ల స్కాం జరిగింది అన్నారు. ప్రభుత్వానికి రూ.371 కోట్లు నష్టం జరిగిందని.. నకిలీ ఇన్‌వాయిస్‌లతో షెల్ కంపెనీలకు నిధులు మళ్లించారన్నారు. ఫండ్స్ ఏమయ్యాయి అన్నది తేలాల్సి ఉందని.. చంద్రబాబుకు అన్ని లావాదేవీల గురించి తెలుసన్నారు. చంద్రబాబును కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సి ఉందని.. ఈడీ, జీఎస్టీ కూడా దీనిపై దర్యాప్తు చేశాయన్నారు. ఈ విచారణలో చంద్రబాబు ప్రధాన లబ్ధిదారుడిగా తేలిందని.. న్యాయపరంగా అన్ని చర్యలు తీసుకుని అరెస్ట్ చేశామన్నారు. ఈ ఆర్థిక కుట్రకు 10 ఏళ్లు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్పొరేషన్‌కు సంబంధించి రూ.371 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండానే నిధులు కాజేసేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. ఘంటా సుబ్బారావుకు నాలుగు పదవులు ఇచ్చారని.. చంద్రబాబు కనుసన్నుల్లోనే ఈ స్కామ్ జరిగిందన్నారు. డిజైన్ టెక్ అనే సంస్థకు ట్రాన్స్‌ఫర్ చేశారని.. కొన్ని షెల్ కంపెనీలకు బదిలీ చేశారన్నారు. నిధులు మళ్లింపుపై చంద్రబాబును ప్రశ్నించాల్సి ఉందని.. ఈ స్కామ్‌కు సంబంధించి డాక్యుమెంట్లు కూడా మాయం చేశారన్నారు. మరిన్ని విషయాలు బయటకు రావాలంటే చంద్రబాబును ప్రశ్నించాల్సి ఉందన్నారు. అన్ని విషయాలు బయటకు రావాలంటే చంద్రబాబును కస్టడీకి తీసుకోవాలని.. ఆధారాలన్నీ కోర్టుకు సమర్పిస్తామన్నారు. ఏ డబ్బులు ఖర్చు చేయకుండానే రూ.371 కోట్లను షెల్ కంపెనీలకు మళ్లించారన్నారు. సాక్షులను ప్రభావితం చేస్తారనే చంద్రబాబును అరెస్ట్ చేశామన్నారు. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ మంత్రి లోకేష్‌ను కూడా ప్రశ్నించాల్సి ఉందన్నారు. లోకేష్, కిలారు రాజేష్ పాత్రపై విచారణ చేయాల్సి ఉందని.. లోకేష్ పాత్ర ఏపీ డెవలప్‌మెంట్‌లోనే కాకుండా ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు డైవర్షన్ కేసుల్లో కూడా ఉందని.. దీనిపైనా సీరియస్‌గా విచారణ జరుగుతోందన్నారు. ముఖ్యమైన పత్రాల మాయం వెనుక చంద్రబాబు కుట్ర ఉందని.. దర్యాప్తులో మరిన్ని విషయాలు బయటకు రావాల్సి ఉందన్నారు. టీడీపీ హయాంలో కేబినెట్ ఆమోదం లేకుండానే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటైందని సంజయ్ తెలిపారు. ఘంటా సుబ్బారావు ఎంఏఈ, సీఈవోగా వ్యవహరించారని.. ఉద్దేశపూర్వకంగా సుబ్బారావుకు నాలుగు పదవులు ఇచ్చారన్నారు. ఈయన కార్పొరేషన్ ఎండీగా, సిఈవోగా, ఉన్నత విద్యా మండలి సలహాదారుగా, సీఎం సలహాదారుగా నియమించారన్నారు. ఈ ఒప్పందానికి డిజైన్ టెక్ ప్రధాన సూత్రదారి అన్నారు. డిజైన్ టెక్‌కి సంబంధించిన భాస్కర్ భార్య అపర్ణ యూపీ కేడర్ అని.. స్కిల్ కార్పొరేషన్ డిప్యూటీ సీఆవోగా వచ్చారన్నారు. నిధుల విషక్షంలో ఆర్థిక శాఖ, సీఎస్ అభ్యంతరాలని పట్టించుకోలేదన్నారు. రూ.58 కోట్ల సాఫ్ట్‌వేర్‌ని రూ.మూడు వేలకోట్ల ప్రాజెక్ట్‌గా చూపించారన్నారు. కుంభకోణంలో కీలక వ్యక్తి అయిన డిజైన్ టెక్‌కి చెందిన మనోజ్ విదేశాలకు పారిపోయారు అన్నారు. చంద్రబాబు పీఏ పెండ్యాల శ్రీనివాస్ కూడా అమెరికా పారిపోయారన్నారు. ప్రభుత్వ ధనం ఎవరిరెవరి ఖాతాల్లోకి అక్రమంగా మళ్లించారో సీఐడీ దర్యాప్తు చేస్తోందన్నారు. చంద్రబాబుని విజయవాడకి తీసుకువస్తున్నామని.. వైద్య పరీక్షల తర్వాత ఈ రోజు సాయంత్రానికి కోర్టులో ప్రవేశపెడతామన్నారు. విదేశాలకి పారిపోయిన కీలక నిందితుల కోసం ఇంటర్ పోల్ తీసుకుంటామని.. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేస్తామన్నారు.

# కవి సమయం

## నేనంటా!

మానవజన్మ
చాలా ఉత్కృష్టమైనది
మహోన్నతమైనదని
దైవత్వాన్ని ధ్యానించే
ఒకే ఒక్క జీవి-మానవప్రాణి
అని విజ్ఞులు అంటారుసుమా!
అంత నీచమైన -నికృష్టమైన
పాపిష్ఠి జన్మ ఇంకొక్కటి లేదంటా!
నేనంటా! ...॥అందరు॥
తెల్లవారి ప్రొద్దుకునికేదాకా!
దనదాహమే ధ్యేయంగా
పాపకృత్యాలు చేస్తూపోయె
జన్మేగదా!
కుల్లు-కుదంత్రాలు-కుట్రలు
ఎదుటవాడు చెడితే బాగుపడతానన్న
జన్మేగదా!
నేనంటా!
...॥అందరు॥
ఏ పాపకృత్యాలు చెయ్యని
మహోన్నతమైన జన్మ
వృక్షజన్మ
కూటికోసం-కోటివిద్యలు
మానవజన్మ
ఏ విద్య లేక బ్రదికేది
వృక్ష జన్మగదా!
ప్రతీ విద్యలో మాయ-మర్మం చేసేది
మనిషేగదా!
వినికిడి-చూపు-కదిలికలేనిజీవి
వృక్షమే గదా!
ఆకలికి- ఆలోసించి
పరుగులు-నడకలు
కుల్లు-కుదంత్రాలు చెయ్యివల్సిన
పనిలేదు
ఉపకారమే తప్పా! అపకారం
చెయ్యని జన్మ- వృక్షజన్మ

...రచయిత
ఎల్.సిద్ధు

# పంచాంగం

మాసం : శ్రావణం, ఏకాదశి రా. 10.20
పునర్వసు రా. 7.15 వ.ఉ. 6.19ల 8.02
ఆదివారం
10-09 -2023

a **మేషం**:హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారులకు పురోభివృద్ధి. ప్రభుత్వోద్యోగులకు విధి నిర్వహణలో ఇబ్బందులెదురవుతాయి. విద్యార్థులకు లక్ష్యం పట్ల ఏకాగ్రత కుదురుతుంది. పోస్టల్, టెలిగ్రాఫ్ రంగాలలో వారికి అనుకూలం. ప్రముఖులను కలుసుకుంటారు.

b **వృషభం** : ఆదాయ వ్యయాలు మీ అంచనాలకు విరుద్ధంగా ఉంటాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ కూడదు. గృహ నిర్మాణాలలో కొన్ని ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవలసివస్తుంది. బ్యాంకింగ్ వ్యవహారాల్లో ఏకాగ్రత అవసరం. మీ తప్పిదాలను సరిదిద్దుకోవటానికి యత్నించండి. గత విషయాలు జ్ఞప్తికి రాగలవు.

c **మిధునం** :భాగస్వామిక వ్యాపారాల దిశగా మీ ఆలోచనలుంటాయి. ధనంకంటే ఆత్మగౌరవానికే ప్రాధాన్యం ఇస్తారు. కొత్త ఆలోచనలు, పథకాలతో ముందుకు సాగుతారు. స్త్రీలకు టీ.వీ చానెళ్ల నుంచి ఆహ్వానం అందుతుంది. విద్యార్థులువ బజారు తినుబండారాలు భుజించుట వల్ల అస్వస్థతకు లోనవుతారు.

d **కర్కాటకం** :ప్రింటింగ్ రంగాలవారికి అక్షర దోషాల వల్ల చికాకులు తప్పవు. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు. రాజకీయ నాయకులకు ప్రయాణాలలో మెళకువ అవసరం. అదనపు రాబడి దిశగా మీ ఆలోచనలుంటాయి.

e **సింహం** : అర్ధాంతరంగా నిలిపి వేసిన పనులు పునఃప్రారంభమవుతాయి. ఉద్యోగస్తులు అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా మెలగవలసి ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. ఉద్యోగస్తులకు రావలసిన క్లైములు మంజూరవుతాయి. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

f **కన్య** :ఆర్థిక ఒడిదుడుకుల వలన చికాకులను ఎదుర్కొంటారు. రాజకీయనాయకులు విదేశీ పర్యటనల కోసం చేసే యత్నాల్లో అడ్డంకులు తొలగిపోతాయి. ముక్కుసూటిగా పోయే మీ ధోరణి వివాదస్పదమవుతుంది. మీ పనులు, కార్యక్రమాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగస్తులకు కొత్త బాధ్యతలతో క్షణం తీరిక ఉండదు.

g **తుల** : స్త్రీలకు విలాస వస్తువుల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆహార, ఆరోగ్య విషయాల్లో తగు జాగ్రత్తలు అవసరం. కార్యసాధనలో ఓర్పు, పట్టుదల ఎంతో ముఖ్యమని గమనించండి. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు పురోభివృద్ధి కానవస్తుంది. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

h **వృశ్చికం** : పెద్దల ఆహార, ఆరోగ్య విషయాల్లో మెలకువ వహించండి. కంపెనీ వ్యవహారాలు, వృత్తి వ్యాపారాల గురించి సన్నిహితులతో చర్చిస్తారు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్థత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. చిన్నతరహా పరిశ్రమల వారికి సదవకాశాలు లభిస్తాయి. మొండిధైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు.

i **ధనుస్సు** :మీ కుటుంబీకులతో ఏకీభవించలేకపోతారు. ఏకాగ్రత లోపించటం వల్ల విద్యార్థినులు ఒత్తిడి ఆందోళనలకు గురవుతారు. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. ప్రేమికులు ఇతరుల కారణంగా చిక్కుల్లోపడే ఆస్కారం ఉంది. ఇంటా బయటా ప్రశాంతత నెలకొంటుంది.

j **మకరం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణ నిలదొక్కుకుంటారు. శ్రమాధిక్యత, వాతవరణంలో మార్పు వల్ల స్త్రీల ఆరోగ్యం మందగిస్తుంది.


k **కుంభం** : ఉద్యోగస్తులు కొత్త బాద్యతలను సమర్థంగా నిర్వహిస్తారు. మీ కళత్ర వైఖరి మీకు ఎంతో చికాకునిస్తుంది. బంధువుల రాకతో ఊహించని ఖర్చులు అధికమవుతాయి. వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరుతుంది.

L **మీనం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. దూర ప్రయాణాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. ఉద్యోగస్తులు అధికారుల నుండి ఒత్తిడి చికాకులను ఎదుర్కొంటారు.


# సాయిబాబా వ్రత గాథ

కోకిల అను సాధువైన స్త్రీ తన భర్త మహేష్‌తో ఒక నగరంలో నివిసిస్తోంది. పరస్పర ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా వారు సంసారం సాగిస్తున్నారు. అయితే మహేష్‌ది దెబ్బలాడు స్వభావం మరియు అతని మాటలతో, భాషలలో సభ్యత అను హద్దులే ఉండేవి కావు. ఇరుగు పొరుగు వాళ్లకు మహేష్ స్వభావం చాలా ఇబ్బందికరంగా ఉండేది. కానీ కోకిల చాలా శాంత స్వభావురాలైన భక్తురాలు. అపారమైన విశ్వాసంతో ఆమె సహృదయంతో... సహనంతో అన్నీ కష్టాలు సహిస్తూ వస్తుండేది. కాలక్రమంగా ఆమె భర్త యొక్క వాపారము దెబ్బతినగా సంసారం సాగడమే కష్టంగా ఉండేది. కాని మహేష్ పొద్దస్తమానం ఇబ్బందులకు గురవుతూ చీటిమాటికి భార్యతో పోట్లాడుతూ ఉండేవాడు. ఒక రోజు మధ్యాహ్నం ఒక సాధువు వారి గృహమునందు నిలిచాడు. ఆ సాధువు కోకిల వదనం చూసి బియ్యం మరియు పప్పు భిక్షం అడుగుతూ సాయిబాబా నిన్ను అనుగ్రహించు గాక అని కోకిలను దీవించాడు. కోకిల చాలా బాధపడుతూ ఈ జీవితంలో తనకు సంతోషనేది రాయబడిలేదంటూ తన విషాద గాథను చెప్పుకుంది.

కోకిల అను సాధువైన స్త్రీ తన భర్త మహేష్‌తో ఒక నగరంలో నివిసిస్తోంది. పరస్పర ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా వారు సంసారం సాగిస్తున్నారు. అరుతే మహేష్‌ది దెబ్బలాడు స్వభావం మరియు అతని మాటలతో, భాషలలో సభ్యత అను హద్దులే ఉండేవి కావు. ఇరుగు పొరుగు వాళ్లకు మహేష్ స్వభావం చాలా ఇబ్బందికరంగా ఉండేది. కానీ కోకిల చాలా శాంత స్వభావురాలైన భక్తురాలు. అపారమైన విశ్వాసంతో ఆమె సహృదయంతో...



**9 గురువారాల వ్రతం:** ఆ సాధువు ఆమెను సాయిబాబా వ్రతమును 9 గురువారములు ఆచరించమని ఉపదేశించినాడు. వ్రత సమయమునందు పళ్ళు పానీయములు లేక ఒక పూట ఆహారము మాత్రమే భుజించాలని ఆదేశించాడు. సాధ్యమైతే సాయిబాబా మందిరానికి వెళ్లి ప్రార్థించాలని లేదా గృహంలో సాయి పూజను ఆచరించి 9 గురువారాలు తన శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా నిర్దేశించబడిన నియమాలను అనుసరించి బీదలకు అన్నదానం గావించి 5 మందికి లేక 11 మందికి శ్రీ సాయి వ్రత పుస్తకాలను ఉచితంగా వితరణ గావించాలి. ఈ వ్రత ఆచరణ చాల మహత్వపూరితమైనది. మరియు కలియుగానికి చాల యుక్తమైనది. ఈ వ్రతము భక్తుని కోర్కెలను తీర్చును. కానీ భక్తునికి సాయినాథునిపై ప్రగాఢ విశ్వాసం మరియు భక్తి కలిగి ఉండాలి. ఏ భక్తుడైతే ఈ వ్రతమును నియమానుసారంగా భక్తిశ్రద్ధలతో ఆచరించునో అతని సమస్త కోరికలు ప్రార్థనలు సాఫల్యం గావించును అని సాధువు కోకిలకు చెప్పెను. కోకిల గూడా ఈ నవ గురువార వ్రతమును ఆచరించాలన్న దీక్షను గైకొని నిర్దేశించబడిన సమయానుసారంగా బీద సాదలకు అన్నదానం గావించి సాయివ్రత పుస్తకములను తొమ్మిదవ గురువారం ఉచితంగా వితరణ గావించి వ్రత దీక్షను పూర్తిగావించినది. అలా కొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆమె కష్టాలన్నీ మాయమైనవి. గృహంలో సుఖ శాంతి వెలిసినది. మహేష్ యొక్క కలహ స్వభావం శాశ్వతంగా అంతరించినది. అతని వ్యాపారం సజవుగా కొనసాగింది.



# గంటా అరెస్ట్ విడుదల



మధురవాడ (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నాయకుడు గంటా శ్రీనివాసరావును శనివారం దిశా ఏసీపీ వివేకానంద ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాములో ప్రధాన నిందితుడుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ఏపీ సిఐడి పోలీసులు అరెస్ట్ అనంతరం విశాఖలో ఎలాంటి హింసాత్మక ఘటనలను జరగకుండా ఉండేందుకు ఆ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసారు. ఈ మేరకు మాజీ మంత్రి గంటా అయన కుమారుడు రవితేజను పోలీసులు అదుపులోకి తీసుకొని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. హై డ్రామా అనంతరం రాత్రి స్టేషన్ బెయిల్ ఇచ్చి విడుదల చేసారు. ఈ సందర్భంగా మీడియా తో గంటా మాట్లాడుతూ దేశంలో నే సీనియర్ నాయకుడు చంద్రబాబు నాయుడని ఎన్నో కీలక పదవులు చేసిన వ్యక్తికి ఎటువంటి నోటీసులు లేకుండా హడావుడి గా అర్ధరాత్రి అరెస్ట్ చేశారని అన్నారు. 16 నెలలు పైగా జగన్ జైల్లో ఉన్నారు అందుకే చంద్రబాబు కూడా జైల్లో ఉండాలి అని జగన్ మోహన్ రెడ్డి భావన అని అన్నారు. ఎదో ఒక కేసులో అరెస్ట్ చేయాలనే జగన్ ఉద్దేశం అని అన్నారు. ఉదయం 5 గంటలకు నా ఇంటికి కూడా వచ్చారు ముందుగా దిశా స్టేషన్ కు తీసుకువచ్చారని అనంతరం మధ్యాహ్నం 1 గంట సమయంలో 161 క్రింద నోటీసు ఇచ్చారని అన్నారు. అధికారం ఎవ్వరికీ శాశ్వితంగా కాదని

ప్రజా వేదికతో మొదలైంది జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఇప్పటివరకు అలాగే సాగుంతుందని . ఈ ప్రభుత్వానికి కోర్టు ఎన్నో సార్లు చివాట్లు పెట్టిన మారడంలేదని మండి పడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజల మద్దతు లేదని, వివేకా మర్డర్ కేసు డైవర్ట్ చేయాలనే ఈ అరెస్ట్ లని అన్నారు. అడియావారం గవర్నర్ ను కలవబోతున్నాము అని తెలిపారు.



## జివిఎంసి కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించండి!




విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : జివిఎంసి కాంట్రాక్టర్లు చేసిన పనుల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని జీవీఎంసి మేయర్, కమిషనర్లకు జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కోరింది. శనివారం స్థానిక హొటల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలుగా కరోనా కష్టకాలంలో ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరిస్తూ సుమారు 300 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు వుండగా ఇంతవరకు 282 కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించారాన్నారు. ఇంకా ప్రస్తుతం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు గాను అదనంగా 150 కోట్ల రూపాయల బిల్లులు పెండింగులో ఉన్నాయన్నారు. ఈ పెండింగ్ బిల్లులను కూడా త్వరగా చెల్లించాలని కోరుతున్నా మన్నారు. గతనెల 29వ తేదీన నగరంలోని అసీలుమెట్ట జంక్షన్ వద్ద నున్న మహారాష్ట్ర మండలిలో జరిగిన జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశములో 11 మంది సీనియర్ సభ్యులతో కూడిన ఎన్నికల కమిటీని నియమించి, వారికి నూతన కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసే పూర్తి భాధ్యతను ఇచ్చామన్నారు. సర్వసభ్య సమావేశములో ఎన్నికల కమిటీకి ఇచ్చిన బాధ్యత ప్రకారము నూతన కార్యవర్గ కమిటీని సీనియర్ కాంట్రాక్టర్లతో సంప్రదించి నూతన కమిటీని ఈ నెల ఒకటో తేదిన అందరి సభ్యుల ఆమోదంతో కమిటీని ప్రకటించా రన్నారు. జీవీఎంసీ అభివృద్ధి పనులైన జి-20, మిలస్, స్వచ్ఛ సర్వేక్షన్, స్మార్టుసిటీ, వార్డు అభివృద్ధి పనులు, గిరిప్రదర్శన, మోడల్ బస్సు షెల్టర్లు, 14,15 వ ఆర్థిక గణాంక పనులు మరియు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వము పనులను కూడా వెంటనే జాప్యము లేకుండా చేసి విశాఖ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన ఘనత జీవీఎంసీ దన్నారు. జీవీఎంసీ సిఫ్ఎంసిలో అప్లోడ్ చేసిన బిల్లులు 2023 జనవరి, ఫిబ్రవరి, మార్చి మరియు ఏప్రిల్ నెలల బిల్లుల్లో కొంత సాంకేతిక లోపాలు వల్ల కొన్ని బిల్లులు మాత్రమే చెల్లింపులు జరిగా యన్నారు. అందువలన అప్లోడ్ చేసిన బిల్లులన్నీ చెల్లింపులు జరిగేటట్లు చూడాలని కోరుతున్నా మన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా స్పెషల్ డెవలప్మెంట్ బిల్లులు చెల్లింపులు జరగలేదన్నారు. కోర్టుకు వెళ్లినవారికి మాత్రమే చెల్లింపులు జరుపి, కోర్టుకు వెళ్ళని వారికి చెల్లింపులు జరపలేదన్నారు. అన్ని రకాల చెల్లింపులు జరిపేటప్పుడు సరళీకృతవిధానాన్ని అమలు జేయాలని కోరుచున్నామన్నారు. తమ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడుగా రొంగలి జగన్నాధం, గౌరవాధ్యక్షుడుగా వి.సత్యనారాయణ, అధ్యక్షుడుగా గొంపా చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా పీ.ఎస్.ప్రసాద్, బీ.రామా నాయుడు, పి.అప్పలరాజు, జీ.దేముడు, ఎం.సంజీవ రెడ్డిలను ఎన్నుకున్నా మన్నారు.

## సెప్టెంబర్ 15నాటికి అన్ని పూర్తికావాలి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 09 : జిల్లాలో చేపడుతున్న ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల నమోదు కార్యక్రమం ప్రక్రియ ఈనెల 12నాటికి అన్ని రకాల ఫారాలను ముగించి, 15నాటికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఓటర్ల నమోదు ప్రక్రియ 2024పై ఈఆర్ఒలు,తహశీల్దార్లు, ఈడిటిలు, బిఎల్ఒలు, సూపర్ వైజర్లతో కలెక్టర్ శనివారం క్యాంపు కార్యాలయంలో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్ఒలు, సూపర్ వైజర్లు ఇంటి నెంబర్లు మార్పులు, 10మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న గృహాలు, అలాగే 100 ఏళ్ళు నిండిన ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## వివేకానంద ఆశ్రమం లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఉట్టు కొట్టు కార్యక్రమం

### – ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర అధ్యక్షుడు కోలా



పూర్ణమార్కెట్ (విజయభాను న్యూస్): విశాఖపట్నం పాత బస్తీ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వివేకానంద సంస్థ వారు 4వ రోజు వేడుకల్లో భాగంగా, ఉదయం 9 గంటలకు 18 రకాల పువ్వులతో పూజలు, సాయంత్రం ఉట్టు కొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కోలా గురువులు పాల్గొని శ్రీకృష్ణ భగవాన్ ని దర్శించుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాలుపంచుకున్న, సేవలందించిన సభ్యులకు కోలా గురువులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా సతివాడ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



సింహాచలం : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసన గా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతివాడ శంకర రావు ఆధ్వర్యంలో సింహాచలం మెయిన్ రోడ్డు లో బెయిటాయించి జగన్ మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు ఈ సందర్భంగా భారీగా ట్రాఫిక్ జామ్

అయింది ఈ కార్యక్రమంలో భోగాపురపు పైడిరాజు బూర్లె అప్పలరాజు జెర్రిపోతుల నర్సింహమూర్తి గండ్రెడ్డి వెంకట్ రమణ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మంచి ఆరోగ్యం అందించడమే జేసీఐ లక్ష్యం



విశాఖపట్నం: నగర ప్రజలందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించాలని ఉద్దేశంతోనే జేసీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జెసిఐ విశాఖ వ్యాలీ సంస్థ అధ్యక్షులు అమరేష్ అన్నారు. శనివారం నగరంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ,షుగర్, కంటి పరీక్షలతో పాటు సంతాన సమస్యలతో బాధపడుతున్న మహిళలు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ జేసిఐ వీక్ సెలబ్రేషన్ లో భాగంగా తొలిరోజు ఆరోగ్యపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,రెండో రోజు తాగునీరు, మూడవరోజు రోడ్ సేఫ్టీ తదితర అంశాలపై వారం రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఐ సెక్రెటరీ ఇంద్రజ, పూర్వ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ వారం రోజులు పాటు పలు రంగాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చెట్లు పంపకం యోగ తదితర కార్యక్రమాలపై విద్యార్థులకు సైతం అవగాహన కల్పిస్తామన్నారు ఆఖరి రోజు పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఘన సన్మాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు దేశవ్యాప్తంగా వారం రోజులు పాటు జేసిఏ సంస్థల ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే సిఐకు సంబంధించిన కార్యక్రమంలో డెంటల్ డాక్టర్ విఠల్ కుమార్,డాక్టర్ మురళి కృష్ణ జేసీ సురేష్, జేసీ సింధూర తదితరులు పాల్గొన్నారు.....

## నేడు ఆర్పీ పట్నాయక్ నగరానికి రాక

### – ఎంవిపి డబల్ రోడ్డులో మ్యూజికల్ అకాడమీ ప్రారంభోత్సవం



విశాఖపట్నం: ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ విశాఖపట్నం విచ్చేస్తున్నారు. ఎంపీపీ కాలనీ డబల్ రోడ్డు లోని కెనరా బ్యాంకు మేడపై నెలకొల్పిన మ్యూజికల్ అకాడమీని ఆర్పీ పట్నాయక్ ప్రారంభించబోతున్నారు. ఇదే విషయమై మ్యూజికల్ అకాడమీ నిర్వాహకులు రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ..ఆదివారం ఉదయం 11 గంటలకు మ్యూజికల్ అకాడమీ ప్రారంభమవుతుందని రవికుమార్ తెలిపారు. ప్రముఖ సిని సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ కు విశాఖపట్నంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే తాము ఆహ్వానించిన వెంటనే మ్యూజికల్ అకాడమీ ప్రారంభోత్సవానికి ఆర్పీ పట్నాయక్ అంగీకరించారని తెలిపారు. వాస్తవానికి ఆదివారం మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు ఆర్పీ పట్నాయక్ అమెరికా వెళ్లాల్సి ఉందన్నారు. విశాఖలోని సంగీతాభిమానులు, సంగీత అభిరుచి కలవారికి తమ అకాడమీలో నిపుణులైన వారితో శిక్షణ ఉంటుందన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి ఎపిజిఇఎఫ్ కీలకపాత్ర

### కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



కాకినాడ, సెప్టెంబర్ 9: ఉద్యోగుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్(ఏపీజిఇఎఫ్) కీలక పాత్ర పోషిస్తుందని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి అన్నారు. అలాగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాలకు సంబంధించి కార్యవర్గాన్ని ఆయన సమావేశంలో ప్రకటించారు. కాకినాడ జిల్లా అధ్యక్షురాలుగా డి శ్రీ లలిత, ప్రధాన కార్యదర్శిగా డి తాతాజీరావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కాకినాడలోని జిల్లా పరిషత్ కళ్యాణ మండపంలో ఎపిజిఇఎఫ్ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకర్ల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఆయా జిల్లాల్లో ఫెడరేషన్ను బలోపేతం చేసేందుకు కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు త్వరలోనే సిపిఎస్, కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు సీఎం జగన్ హామీ ఇచ్చారన్నారు. అలాగే వారిని రెగ్యులర్ చేసేందుకు ఉన్న అడ్డంకులను కూడా తొలగింపు చేయాలని తాము సీఎంను కోరినట్లు చెప్పారు. సిపిఎస్ ఉద్యోగుల గురించి ఆయన మాట్లాడుతూ వారికి కూడా 2014 జూన్ 15కి ముందున్న ఐదేళ్లు సర్వీస్ దాటిన వారిని పరిగణలోకి తీసుకుంటామని సీఎం చెప్పారని ఆ నిబంధనను తొలగించి అందర్నీ తీసుకోవాలని తాము సూచించినట్లు చెప్పారు. సిపిఎస్ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్ చేసేందుకు తమ ఫెడరేషన్ వివిధ రూపాల్లో ప్రయత్నం చేస్తుందని, దాని ఫలితం త్వరలోనే ఉంటుందనే ఆశ భావాన్ని వెంకట్రామిరెడ్డి వ్యక్తం చేశారు. తమ ఫెడరేషన్లో 130 సంఘాలు ఉండగా అందులో 29 గుర్తింపు సంఘాలు ఉన్నాయన్నారు. ఉద్యోగ సమస్యలన్నీ వరుస క్రమంలో పరిష్కరించేందుకు సీఎం జగన్ సానుకూలత వ్యక్తం చేస్తున్నట్లు కాకర్ల చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవ పాల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పర్తి నిఖిల్ కృష్ణ, రాష్ట్ర ఫెడరేషన్ కో చైర్మన్ విఎస్ దివాకర్, రాష్ట్ర కోశాధికారి జి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలుగు జ్యోతి, జిల్లా సెక్రెటరీ జనరల్ పిఎస్వివి సత్యనారాయణ, నాయకులు నక్క వెంకటరత్నం, గోవర్ధన్, సూరిబాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఈశ్వర సాయి, మెహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాలకు చెందిన కార్యవర్గ సభ్యులను ప్రకటించారు.

కాకినాడ జిల్లాకు అధ్యక్షురాలుగా డి శ్రీ లలిత, ప్రధాన కార్యదర్శిగా డి తాతాజీ రావు, ఉపాధ్యక్షులుగా పి సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా షేక్ మహబూబ్ బాషా లను ప్రకటించారు. అంతరం వారిని ఉద్యోగులు ఘనంగా సత్కరించారు.

## అక్రమ అరెస్టు వల్ల చంద్రబాబుకు ప్రజాదరణ పెరిగింది

### ఏపీలో కాబోయే సీఎం చంద్రబాబే : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అరెస్ట్




అనంతగిరి, విజయభాను న్యూస్, అరుకు నియోజకవర్గం : అనంతగిరి, అరకు నియోజకవర్గం అరకువేలి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనలు చేస్తారని పోలీసులు ముందస్తుగా అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ని అరెస్ట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని రాష్ట్రం రాష్ట్ర ప్రజలకోసం అహర్నిశలు కష్టపడే నాయకుడిని ఏ తప్పు లేకుండా అరెస్ట్ చేయడం వైసీపీ ప్రభుత్వనికి మంచిదికదాని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారాని అక్రమ అరెస్టు వల్ల చంద్రబాబుకు ప్రజాదరణ పెరిగింది ఏపీలో కాబోయే సీఎం చంద్రబాబేనని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, మాజీ ఎంపీపీ పొద్దు అమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నుయిక రమేష్,గన్నెల వైస్ సర్పంచ్ మండల మహిళా అధ్యక్షురాలు వంతల ద్రౌపతి, టీడీపీ యువ నాయకులు కిల్లో శ్యామ్,పిట్టా గుండన్న,లాయర్ రత్నం రాజు, సునీల్ కుమార్, ,అనంతగిరి, మండలకేంద్రంలో చంద్రబాబు అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తూ, ధర్నా నిర్వహించారు, ఈకార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు,



# మధుమేహానికో కోత

## ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ చికిత్సలు





అసలే ఊబకాయం. ఆపై మధుమేహం. రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. బరువు తగ్గితే రెండింటినీ అదుపు చేసుకోవచ్చు. ఇందుకు ఆహార, వ్యాయామ నియమాలు కీలకమన్నది నిజమే గానీ నూటికి పది మందికే ఇవి ఉపయోగపడుతున్నాయి. మిగతావారి సంగతేంటి? ఇలాంటివారి కోసమే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు పుట్టుకొచ్చాయి. ఇవీ అందరికీ చేయటం కుదరదు. చాలామంది శస్త్రచికిత్సల మాట వినగానే బెంబేలెత్తి పోతుంటారు కూడా. ఈ నేపథ్యంలో మధ్యేమార్గంగా ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ పద్ధతులు సరికొత్త ఆశలు రేపుతున్నాయి.

ఊబకాయం పెద్ద సమస్య. దీంతో మధుమేహం ముప్పు పెరుగుతుంది. మధుమేహం మరింత తీవ్రమవుతుంది కూడా. రోజురోజుకీ వీటి బారినపడుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య గణన ప్రకారం.. తెలంగాణలో 41.7% మంది మగవారు, 40.2% మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయం గలవారే. ఆంధ్రప్రదేశ్‌లోనైతే 44.4% మంది మగవారు, 37.7% మంది మహిళలు వీటితో సతమతమవుతున్నారు. అంతేకాదు.. పెద్దవారిలో సుమారు 20% మంది మధుమేహంతోనూ బాధపడుతున్నారు. ఊబకాయానికీ మధుమేహానికీ ప్రత్యక్ష సంబంధం ఉంటుండటం.. ఇవి రెండూ గలవారికి గుండెజబ్బులు, కాలేయానికి, క్లోమానికి కొవ్వు పట్టటం, అవయవాల చుట్టూ కొవ్వు పేరుకోవటం, కీళ్లు అరగటం, స్తంభన లోపం వంటి సమస్యల ముప్పు పెరుగుతుండటం వల్ల బరువు తగ్గించుకోవటం తక్షణ ప్రాధాన్యంగా మారిపోయింది. కనీసం 10% బరువు తగ్గినా సమస్యలను చాలావరకు తగ్గించుకోవచ్చు. ఇందుకు నిన్న మొన్నటి వరకు జీవనశైలి మార్పులు తప్ప మరో మార్గం కనిపించేది కాదు. వీటితో ఫలితం కనిపించకపోతే ఇక అంతే అనుకునేవారు. బరువును తగ్గించే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావటంతో కొత్త ఆశలు చిగురించాయి. అయితే శస్త్రచికిత్సలు చాలామందికి అనువైనవి కాకపోవటం, వీటిని చేయించుకోవటానికి భయపడటం పెద్ద అవరోధంగా మారింది. ఇలాంటి ఇబ్బందులను తప్పించటానికి ఎండోస్కోపిక్ పద్ధతిలో చేసే చికిత్సలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ఉద్దేశం- పొట్ట మీద ఎలాంటి కోత పెట్టకుండానే లోపల్నుంచే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించటం, పేగుల పనితీరును మార్చటం.

### రెండు పద్ధతులు..

బేరియాట్రిక్ ఎండోస్కోపీ పద్ధతులను జీర్ణాశయానికే పరిమతమయ్యేవి, పేగుల పనితీరును మార్చేవి.. ఇలా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. జీర్ణాశయానికి చేసే చికిత్సలు బరువు తగ్గటానికి.. చిన్నపేగుల్లో చేసే చికిత్సలు మధుమేహం అదుపులోకి రావటానికి తోడ్పడతాయి.

### 1. జీర్ణాశయ చికిత్సలు

తిండి తగ్గితే బరువు తగ్గుతుంది. ఇది అందరికీ తెలిసిందే. ఆ విషయం తెలిసినా తిండి తగ్గించుకోలేకపోతే? జిహ్వ చాపల్యాన్ని ఆపుకోలేకపోతే? ఇలాంటివారి కోసం పురుడు పోసుకున్నవే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించే చికిత్సలు.

బుడగ అమర్చటం (ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్) జీర్ణాశయంలో బెలూన్‌ను ప్రవేశపెట్టి, తిండిని తగ్గించేలా చేయటం దీని ప్రత్యేకత. బెలూన్లలో ఓర్బెరా, ఒబలాన్, ట్రాన్స్‌పైలోరిక్ వంటి రకాలున్నాయి. బెలూన్‌ను ఎక్కడ ఉంచాలి? ఎప్పుడు తీయాలి? అనే దాన్ని బట్టి ఎవరికేది ఉపయోగపడుతుందన్నది నిర్ణయిస్తారు. అవసరమైతే రెండు, మూడు బెలూన్లు ప్రవేశపెట్టొచ్చు. ఓర్బెరా బెలూన్‌ను లోపలికి పంపించాక, దాన్ని చేరుకొని సెలైన్ ద్రావణంతో నింపుతారు. ఒబలాన్ బెలూన్ మాత్రలా ఉంటుంది. దీనికి ఒకవైపున సన్నటి గొట్టం ఉంటుంది. ముందు గొట్టాన్ని పట్టుకొని మాత్రను మింగిస్తారు. అల్ట్రాసౌండ్ పరీక్షలో చూస్తూ జీర్ణాశయంలో అవసరమైన చోట కుదురుకునేలా చేస్తారు. ఇది స్థిరపడ్డాక గొట్టం ద్వారా బెలూన్‌లోకి గాలిని నింపుతారు. అవసరమైతే ప్రతి నాలుగు వారాలకు ఒకటి చొప్పున ఇలాంటి బెలూన్లను మూడు వరకు అమరుస్తారు. ట్రాన్స్‌పైలోరిక్ బెలూన్ అయితే కొద్దిగా మత్తుమందు ఇచ్చి అమర్చాల్సి ఉంటుంది. ఇందులో పెద్ద బెలూన్‌కు మరో చిన్న బెలూన్ అనుసంధానంగా ఉంటుంది. ఎండోస్కోప్ ద్వారా దీన్ని లోపలికి పంపించి, సెలైన్ ద్రావణంతో నింపుతారు. పెద్ద బెలూన్ జీర్ణాశయంలోనే ఉంటుంది. చిన్న బెలూన్ అక్కడే ఉండొచ్చు లేదా చిన్నపేగులోకి జారిపోవచ్చు. ఈ ప్రక్రియ 15-30 నిమిషాల్లోనే పూర్తవుతుంది. కొద్ది గంటల్లోనే ఇంటికి వెళ్లిపోవచ్చు. పద్ధతి ఏదైనా బెలూన్ చేసే పని ఒక్కటే. జీర్ణాశయం పరిమాణాన్ని తగ్గించటం. దీంతో కొంచెం తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. తిండి తక్కువగా తినటం వల్ల బరువు తగ్గుతుంది. గ్లూకోజూ అదుపులోకి వస్తుంది.

శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 30-40 గలవారికి, జీవనశైలి మార్పులను కచ్చితంగా పాటించటానికి అంగీకరించినవారికి బెలూన్ చికిత్స చేస్తారు. ఇంతకుముందు జీర్ణాశయ, అన్నవాహిక సర్జరీలేవీ చేయించుకొని ఉండకూడదు కూడా. సాధారణంగా బెలూన్‌ను ఏడాది దాటాక తీస్తారు.

### లోపల్నుంచి కుట్టటం (స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ)

జీర్ణాశయాన్ని కత్తిరించకుండా లోపల్నుంచే కుట్లు వేసి, సైజు తగ్గించటం దీనిలోని కీలకాంశం. ముందుగా స్వల్పంగా మత్తుమందు ఇచ్చి, నోటి ద్వారా ఎండోస్కోపీని జీర్ణాశయంలోకి పంపిస్తారు. తర్వాత ఒంపు తిరిగి ఉండే జీర్ణాశయం వైపున లోపల్నుంచే అధునాతన పరికరంతో కుట్లు వేస్తారు. దీంతో జీర్ణాశయం గొట్టం మాదిరిగా, అరటిపండు ఆకారంలోకి మారుతుంది. జీర్ణాశయం సైజు సుమారు 70-80% వరకు తగ్గిపోతుంది. అందువల్ల కొంచెం తినగానే కడుపు నిండుతుంది. జీర్ణాశయం కేలరీలు గ్రహించుకోవటమూ తగ్గుతుంది. ఆహారం ఎక్కువసేపు అక్కడే ఉండటం వల్ల చాలాసేపు ఆకలి వేయకుండానూ ఉంటుంది. ఇవన్నీ బరువు, గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి.


బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారు, సర్జరీ ఇష్టం లేనివారు దీన్ని చేయించుకోవచ్చు. 18 ఏళ్లు పైబడి, బీఎంఐ 30 కన్నా ఎక్కువగా ఉండేవారికే దీన్ని చేస్తారు. బెలూన్‌తో పోలిస్తే ఇది దీర్ఘకాలం.. 4-5 ఏళ్ల వరకు బరువు అదుపులో ఉండేలా చేస్తుంది. కుట్లు జీవితాంతం ఉన్నా ఏమీ కాదు. దుష్ప్రభావాలేవీ ఉండవు. జీర్ణాశయం స్వభావం, పనితీరు ఏమీ మారదు. పోషకాల లేమి తలెత్తదు.

### 2. చిన్నపేగు చికిత్సలు

ఇవి ప్రధానంగా మధుమేహం కోసం ఉద్దేశించినవి. మనం తిన్న ఆహారం జీర్ణమై, అందులోని పోషకాలు ఒంట బట్టటానికి చిన్నపేగు కీలకం. గ్లూకోజు స్థాయులను తగ్గించే జీఎల్‌పీ-1 వంటి హార్మోన్లు ఇందులోనే ఉత్పత్తి అవుతుంటాయి. నిజానికి చిన్నపేగు మొత్తం ఒకటే అయినా పోషకాలను గ్రహించుకోవటంలో ఒకో భాగం ఒకోలా ఉపయోగపడుతుంది. దీన్ని డియోడినం (తొలిభాగం), జెజునం (మధ్యభాగం), ఇలియం (చివరిభాగం) అని మూడు భాగాలుగా విభజించుకోవచ్చు. ఇవి జీవక్రియల్లో వేర్వేరు పనులను నిర్వర్తిసుంటాయి. అందుకే మధుమేహ నియంత్రణలో ఇప్పుడు చిన్నపేగు మీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. మున్ముందు మధుమేహ చికిత్సలో ఇలాంటి శస్త్రచికిత్స పద్ధతులే ప్రధానం కానున్నాయి.

### పేగులో గొట్టం (డియోడినల్-జెజునల్ బైపాస్ లైనర్)

దీన్ని డియోడినల్ స్లీవ్ అనీ అంటారు. తిన్న ఆహారాన్ని చిన్నపేగు తొలిభాగం, మధ్యభాగం మొదట్లో జీర్ణం కాకుండా చేయటం దీని ఉద్దేశం. ఎండోస్కోప్ ద్వారా మృదువైన, పలుచటి పొరతో కూడిన గొట్టంలాంటి పరికరాన్ని (ఎండోబ్యారియర్) చిన్నపేగు మొదట్లో అమర్చటం ఇందులోని కీలకాంశం. పరికరం సుమారు 60 సెంటీమీటర్ల పొడవుంటుంది. కిరీటంలా ఉండే దీని తలభాగాన్ని జీర్ణాశయం అడుగున బిగించి, కింది భాగాన్ని చిన్నపేగులో జెజునం మధ్యలోకి జారవిడుస్తారు.



తర్వాత రంగు ద్రవాన్ని లోపలికి పంపించి పరికరం సరిగా కుదురుకుందో లేదో చూస్తారు. ఎండోబ్యారియర్ మూలంగా జీర్ణాశయంలో ముద్దగా మారిన ఆహారం డియోడినం, జెజునం తొలిభాగంలో జీర్ణం కాకుండానే కిందికి వెళ్లిపోతుంది. ఫలితంగా పేగులు పోషకాలు గ్రహించుకోవటం తగ్గుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించే జీఎల్‌పీ-1 హార్మోన్ స్థాయులు పెరగటానికీ ఇది తోడ్పడుతుంది. ఇలా రక్తంలో గ్లూకోజు స్థాయులు తగ్గేలా చేస్తుంది. జీఎల్‌పీ-1 హార్మోన్ మెదడు మీదా ప్రభావం చూపుతుంది. కడుపు నిండిన భావన కలిగించి, బరువు తగ్గటానికి దోహదం చేస్తుంది.

మధుమేహం నియంత్రణలో లేని ఊబకాయులకు, బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారికి, భారీ ఊబకాయులకు, ఇతరత్రా శస్త్రచికిత్సల కోసం గ్లూకోజు మోతాదులు తగ్గించుకోవాలని అనుకునేవారికిది బాగా ఉపయోగపడుతుంది. ఇది గంటలోనే పూర్తయ్యే చికిత్స. అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. గొట్టాన్ని ఆరు నెలల తర్వాత తొలగించొచ్చు. కావాలంటే ఏడాది వరకు కొనసాగించొచ్చు. అవసరమైతే మార్చి, కొత్తది వేసుకోవచ్చు. దీంతో రక్తంలో మూడు నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు కూడా 10-12% వరకు తగ్గటం విశేషం.

### జిగురుపొరను సరిదిద్దటం (డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్)

మధుమేహంతో బాధపడేవారిలో చిన్నపేగు తొలిభాగంలోని జిగురుపొర (మ్యూకస్) మందంగా తయారవుతుంది. దీంతో గ్లూకోజు మోతాదులను నియంత్రించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గుతుంది. దెబ్బతిన్న పొరను తొలగించి, పునరుత్తేజితం చేస్తే గ్లూకోజు స్థాయులూ నియంత్రణలోకి వస్తాయి కదా. డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్ (డీఎంఆర్) చేసే పని ఇదే. ఇందులో ముందుగా నోటి ద్వారా డియోడినంలోకి ఎండోస్కోప్‌ను పంపిస్తారు. అనంతరం జిగురుపొరలోకి సెలైన్ ద్రావణాన్ని ఎక్కించి, ఇతర పొరలు వేరయ్యేలా చేస్తారు. ఎండోస్కోప్ ద్వారా మరో ప్రత్యేక గొట్టాన్ని పంపిస్తారు. దీని చివర ఉండే వేడి బెలూన్ సాయంతో మందంగా మారిన జిగురుపొరను కాల్చేస్తారు. కొంత కాలానికి అక్కడ కొత్త జిగురుపొర పుట్టుకొస్తుంది.


### జిగురుపొరను కాల్చటం పునరుత్తేజితమైన జిగురుపొర

మందులతో గ్లూకోజు నియంత్రణలో రానివారికిది సురక్షితమైన, సమర్థమైన చికిత్స అనుకోవచ్చు. దీంతో హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతుంది. ఒక మాదిరి మధుమేహం గలవారికి మందుల అవసరం తప్పుతున్నట్టు, మధుమేహం మరీ ఎక్కువగా గలవారు మందుల మోతాదులు తగ్గించుకుంటున్నట్టు న్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. దీన్ని చేయించుకున్నాక అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. కాకపోతే ఇది తాత్కాలిక ప్రక్రియ. అవసరమైతే ఆర్నెళ్లకోసారి చేయాల్సి ఉంటుంది. మనదేశంలో దీన్ని ప్రయోగాత్మకంగానే చేస్తున్నారు.

### జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి

బరువు, మధుమేహ చికిత్సలు చేయించుకున్నాక తొలి వారంలో ద్రవాలు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. లి 2-3 వారాల వరకు ద్రవాలతో పాటు మెత్తటి పదార్థాలు తినొచ్చు. లి 4వ వారం నుంచి రోజువారీ ఆహారం తీసుకోవచ్చు గానీ కేలరీలు తక్కువగా లభించేలా చూసుకోవాలి. లి ఆ తర్వాత కూడా ఆహార, వ్యాయామ నియమాలు కచ్చితంగా పాటించాలి.

# పుచ్చపండు లాంటి ఆరోగ్యం!



ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూరించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపండులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లుగానూ పనిచేస్తాయి. అంటే రోగనిరోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతాయన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా. కంటి చూపు మెరుగు: పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి. రక్త ప్రసరణ ఉత్తేజం: పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైటిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**రక్తపోటు అదుపు:** పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

**పుండ్లు మాన్పుతుంది:** ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది. ఆర్జినైన్ రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే పుండ్లు త్వరగా మానటానికీ దోహదం చేస్తుంది.

**విషతుల్యాలు పోగొడుతుంది:** పుచ్చపండులో నీరు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా ఇందులో ఖనిజాల పాళ్లు మెండు. అలాగే ఒంట్లో ఆమ్ల స్వభావాన్నీ తగ్గిస్తుంది. మూత్రం ఎక్కువగా వచ్చేలా చేస్తుంది. అందువల్ల ఒంట్లో పేరుకుపోయిన విషతుల్యాలు పోగొట్టుకోవాలని భావించేవారికిది ఎంతగానో ఉపయోగపడుతుంది.

**తక్షణ శక్తి:** పుచ్చపండు తేలికగా జీర్ణమవుతుంది. మంచి పిండి పదార్థాలు సైతం ఉండటం వల్ల తక్షణ శక్తినిస్తుంది. అందువల్ల నీరసం, నిస్సత్తువ వంటివి వెంటనే తగ్గుతాయి. మానసికంగానూ మంచి హుషారు, ఉత్సాహం చేకూరుతాయి.

**పలుకులూ మేలే:** పుచ్చకాయ గింజల్లోని పలుకుల్లో ఉండే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు సైతం మేలు చేసేవే. వీటిల్లో పీచు కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని ఇనుమడింపజేసేవే.

# ఎందుకీ నోటిపూత? సమస్య-సలహా



సమస్య: నేను గత 3 నెలలుగా నోటిపూతతో బాధపడుతున్నాను. ఏమాత్రం కారం తగిలినా నొప్పి, మంట పుడుతున్నాయి. రైబోఫ్లావిన్ మాత్రలు వాడాను. పెద్దగా ఫలితం లేదు. దీనికి కారణాలేంటి? పరిష్కారమేంటి?

సలహా: నోటిపూత (ఆఫ్తస్ అల్సర్లు) తరచూ చూసే సమస్యే. నాలుక, బుగ్గలు, పెదాల మీద ఎక్కడైనా పుండ్లు పడొచ్చు. కొందరికి చిగుళ్ల మీదా ఏర్పడొచ్చు. ఇవి చిన్నవే అయినా బాగా ఇబ్బంది కలిగిస్తాయి. ఏం తిన్నా నొప్పి, మంట వేధిస్తాయి. మీలాగే చాలామంది నోటిపూతకు ప్రధాన కారణం బి విటమిన్ల లోపమే అనుకుంటుంటారు. రైబోఫ్లావిన్ వంటి మాత్రలు కొనుక్కొని వేసుకుంటుంటారు. నిజానికివి ఎందుకు ఏర్పడతాయన్నది కచ్చితంగా తెలియదు. బి విటమిన్ల లోపంతో నోటిపూత రావటం అరుదనే అనుకోవచ్చు. దీనికి రకరకాల అంశాలు దోహదం చేయొచ్చు. కొందరికి మానసిక ఒత్తిడితో రావొచ్చు. ఇలాంటి పుండ్లు విద్యార్థుల్లో.. ముఖ్యంగా యుక్తవయసులో ఎక్కువగా చూస్తుంటాం. బుగ్గలు, పెదాల లోపలి భాగం పొరపాటున పండ్ల కింద పడటంతోనూ పుండ్లు ఏర్పడొచ్చు. కొన్నిరకాల వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ముఖ్యంగా హెర్పిస్ మూలంగానూ పుండ్లు ఏర్పడొచ్చు. కొందరికి సోడియం లారీల్ సల్ఫేట్‌తో కూడిన టూత్‌పేస్ట్, మౌత్‌వాష్‌లతోనూ తలెత్తొచ్చు. కాఫీ, గుడ్లు, ఛీజ్, మసాలాలు, పుల్లటి పదార్థాలు పడకపోవటమూ కారణం కావొచ్చు. జీర్ణాశయంలో పుండ్లకు దారితీసే హెలికోబ్యాక్టర్ పైలోరీ బ్యాక్టీరియా మూలంగానూ ఇవి ఏర్పడొచ్చు. సీలియాక్ డిసీజ్, క్రాన్స్, అల్సరేటివ్ వంటి జబ్బులూ దీనికి దారితీయొచ్చు. ల్యూపస్ వంటి స్వీయరోగనిరోధక సమస్యలతో బాధపడేవారిలోనూ చూస్తుంటాం.

మామూలుగానైతే నోటిపూత వారం, రెండు వారాల్లో దానంతటదే తగ్గుతుంది. పెద్దగా మందుల అవసరమేమీ ఉండదు. మీరు పుండ్లు ఎలా ఉన్నాయన్నది తెలియజేయలేదు. ఒకవేళ పుండ్లు పెద్దగా ఉన్నా, తరచూ వస్తున్నా, రెండు వారాలు దాటినా తగ్గకపోతున్నా, పుండ్లు పెదాల చివర్ల వరకు విస్తరిస్తున్నా, భరించలేని నొప్పి వస్తున్నా, పుండ్లతో పాటు జ్వరం వస్తున్నా చికిత్స అవసరమవుతుంది.

మీకు ఇలాంటి లక్షణాలేవైనా ఉంటే దగ్గర్లోని జనరల్ ఫిజిషియన్‌ను సంప్రదించటం మంచిది. కారణాలను విశ్లేషించి తగు చికిత్స చేస్తారు. మీకు ఏవైనా పదార్థాలు పడకపోతే వాటిని తినకపోవటం, పండ్లు కూరగాయలు ఎక్కువగా తినటం, నోటిని శుభ్రంగా ఉంచుకోవటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, కంటి నిండా నిద్రపోవటం ద్వారా వీటిని నివారించుకోవచ్చు.

# మంచి విద్య మెరుగైన భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది




భుజాలపై బాధ్యతను స్వీకరించాలన్నారు. ఉన్నత విద్యలో రాణించాలనే ఉన్నత సంకల్పంతో సాధారణ కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులను ఉన్నతంగా మలచాలని, వీరు అత్యున్నత శక్తిగా మారి తమ వర్గాలలో అభివృద్ధికి భవిష్యత్తులో దోహదకారిగా నిలుస్తారన్నారు.

ప్రతిష్టాత్మక ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నత విద్య జ్ఞాన నిధిగా, దేశంలోని అత్యంత పురాతన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలుస్తోందన్నారు. సుదీర్ఘ కాలంగా ప్రగతిని ఏయూ కలగి ఉందన్నారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలకు ఏయూ సిద్ధమవుతోందన్నారు. నేటి ఏయూ ప్రగతికి ఎందరో కృషిచేసారన్నారు. విశ్వవిద్యాలయం తొలి రోజుల్లో దార్శినికుల్కైన సర్ సి.ఆర్. రెడ్డి, భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ, యూజీసీ తొలి చైర్మన్ డాక్టర్ వి.ఎస్. కృష్ణ వంటివారు సారధ్యంలో ఎంతో ప్రగతి సాధించిందన్నారు.

నేడు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఒక మల్టీడిసిప్లీనరీ విశ్వవిద్యాలయంగా నిలుస్తోందనిఅన్నారు. ప్రపంచ విద్య అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందిస్తూ, నూతన విద్యా విధానం 2020ని ఆచరణలో చూపుతూ గ్లోబల్ ట్రెండ్స్కు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతోందన్నారు.తద్వారా యువత ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో అవకాశాలను అందుకునే అవకాశం ఏర్పడుతోందన్నారు. ప్రస్తుత ఏయూ అధికారులు ఒక నవ్య ఆలోచనతో పనిచేస్తూ స్టార్టప్ వ్యవస్థను ఏర్పాటు చేసారన్నారు. నాస్కాం సెంటర్ ఆఫ్ మెషీన్ ఇంటెలిజెన్స్-ఐఓటి, టెక్నాలజీ హబ్గా నెలకొల్పిన ఆ హబ్ ఇప్పటికే 124 అంకుర సంస్థలను స్థానం కల్పించిందన్నారు. ఫార్మ ఇంక్యుబేషన్ బయోలాజికల్ మోనిటరింగ్ సెంటర్ ఎలిమెంట్, మెరైన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అవంతి సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్, ఏయూ - రోసీస్ డ్రోన్ టెక్నాలజీ సెంటర్, సౌండ్,వీడియో టెక్నాలజీ కేంద్రం ఏయూ - లూక్స్, సెంటర్ ఫర్ ఫుడ్ టెస్టింగ్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్లు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిలుస్తాయన్నారు. ఏయూ అమలు చేస్తున్న నూతన విధానాలను ఇతర విశ్వవిద్యాలయాలు సైతం అమలు చేస్తే ప్రతిభ కలిగిన యువతను దేశంలో స్థిరపడే విధంగా చేయడం సాధ్యపడుతుంది.

ఏయూలో విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యి మార్కు దాటిందని, 49 దేశాల విద్యార్థులు ఏయూలో చదువుకుంటున్నారన్నారు. యూఎస్ ఎంబసీ ఏయూలో అమెరికన్ కార్నర్ను నెలకొల్పిందని, దీనిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. ట్రాన్స్ డిసిప్లీనరీ హబ్ని నెలకొల్పి జరుపుతున్న నవ్య పరిశోధనలు వివరించారు. ఏయూ డాక్టర్ వి.ఎస్.కృష్ణ గ్రంథాలయంలో తాళపత్రాల డిజిటల్కైజేషన్ చేసిన విధానం, ఏయూ అంతర్గత మాగ్జైన్ ఏయూ లుక్స్ చేస్తున్న కృషి, అత్యంత విలువైన ఏయూ భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడిన విధానం, నిరుపయోగంగా ఉన్న భూములను దాతల సహాయంతో అభివృద్ధి చేసామని చెప్పారు.

విద్యార్థుల ప్లేస్మెంట్స్లో ప్రత్యేక శ్రద్ద చూపుతూ పనిచేసి, ఫలితాలు సాధించిన విధానం యూనివర్సిటీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.ఈ సంవత్సరం ఏయూ విద్యార్థులు అత్యధిక వేతనంగా రూ 84.5 లక్షలతో ఉపాధి అవకాశాలను సాధించారన్నారు. ఏయూ పరిశోధన, మౌళిక వసతుల అభివృద్ధికి ఉపయుక్తంగా ఎంఓయూలు చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్య అతిధి జిఎంఆర్ సంస్థల అధినేత జి.ఎం రావు మాట్లాడుతూ విద్యాభ్యాసం తరువాత ఎటువంటి సమాజంలో మనం జీవిస్తున్నామో తెలుసుకోవాలి. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ మానవ మేధస్సును అధిగమిస్తోంది. ఇటువంటి తరుణంలో ప్రత్యేక నైపుణ్యాలు కలిగి ఉండల్సిన అవసరం ఉంది. 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఏయూ పూర్వవిద్యార్థులు తమకు తారసపడతారు. విద్యతో పాటు విభిన్న నైపుణ్యాలను సైతం కలిగి ఉంటేనే విజేతలుగా నిలుస్తారు.ఏయూలో విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి మౌళిక వసతుల కల్పన రంగంలో ఒక సమర్ధవంతమైన వ్యక్తిగా నా ప్రస్తానం సాగింది. నా ప్రయాణంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి, విజయమార్గం అంత సాఫీగా ఉండదు. తానకు హైదరాబాద్, ఢల్లీ ఎయిర్పోర్ట్ల నిర్మాణంలో ఎదురైన సవాళ్లు, దార్శినికతతో పనిచేసి, విజయం సాధించిన విధానాలను ఉదహరించారు. జి 20కి భారత్ ఆతిధ్యం ఇచ్చింది, విదేశీ అద్యక్షులు భారత్కి వచ్చారు. బలమైన భారత్ దేశాన్ని వీరంతా దర్శిస్తున్నారు. మన తుదిశ్వాస వరకు అభ్యాసనం కొనసాగించాలి. ఆర్టిఫీషియల్ ఇంటిలెజెన్స్ నేడు సమాజాన్ని నడిపిస్తోంది, దీన్ని అందిపుచ్చుకుంటే మనదే పైచేయి అవుతుంది. వినయం లేని చదువు వ్యర్థం. ఆధ్యాత్మికత, యోగ మానవుని మనస్సుని, శరీరాన్ని సమన్వయం చేస్తుంది. రెండేళ్లలో ఏయూ శతాబ్ధి మహోత్సవాన్ని జరుపుకోనుంది. దీనిలో మీరంతా భాగం కావాలని కోరుకుంటున్నారు. భవిష్యత్





నాయకులుగా, ఆవిష్కర్తలుగా, మార్పుకు కారకులుగా నిలవాలని కోరుకుంటున్నాను. ఊహించని విజయాలు మీరు సాకారం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

రాష్ట్ర విద్యశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఏయూ పేరు వింటేనే తెలుగు ప్రజల హృదయాలు పులకిస్తాయన్నారు. ఏయూ అనుబంధ కళాశాల విద్యార్థిగా, విద్యాశాఖ మంత్రిగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. 1957లో దేశంలోనే తొలి సారిగా ఎంబిఏ కోర్సును ప్రారంభించిన ఘనత ఏయూకి ఉంది. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి రామన్ ఏయూలో పరిశోధనలు జరిపారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి విద్య రంగానికి వేలకోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నారరన్నారు. విలువైన మానవ వనరులను సృష్టించడం లక్ష్యంగా విద్యకు అత్యధిక ప్రోత్సాహం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రాధమిక స్థాయి నుంచి విద్యను బలోపేతం చేస్తున్నామన్నారు. స్నాతకోత్సవంలో ప్రధానం చేసే బెస్ట్ రీసెర్చర్ అవార్డును ఈ స్నాతకోత్సవంలో నలుగురికి ప్రధానం చేశారు. ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్య బి.మోహన్ వెంకట రామ్, ఆచార్య వజీర్ మహ్మద్లకు గవర్నర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు.

### హాస్టల్ భవనాలు ప్రారంభం....

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన మూడు నూతన హాస్టల్ భవనాలను రాష్ట్ర గవర్నర్ స్నాతకోత్సవం వేదికపై ప్రారంభించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు నిర్మించి, బహూకరించిన సర్ మోక్షగుండం విశ్వేసరయ్య హాస్టల్, అంతర్జాతీయ విద్యార్థులకు నిర్మించిన భారత్ జి 20 ప్రెసిడెన్సీ హాస్టల్, శతాబ్ది క్లాసిక్ హాస్టల్ భవనాల శిలాఫలకాలను ఆవిష్కరించి

గవర్నర్ చేతుల మీదుగా హాస్టల్స్ను ప్రారంభించారు. స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ను వర్సిటీ తరపున సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. గవర్నర్ చేతుల మీదుగా ముఖ్య అతిధి జి.ఎం రావును, గౌరవ డాక్టరేట్ గ్రహీతలు కొలకలూరి ఇనాక్, అల్లూరి ఇంద్రకుమార్, విద్యశాఖ మంత్రి బొత్స సత్యనారాయణలను సత్కరించారు.కార్యక్రమంలో ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, వర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా

- అభివృద్ధి పనులపై సమీక్ష, సమస్యలు తెలుసుకోవాలని వచ్చా.
- ఏజెన్సీలో సేవలందిస్తున్న అధికారులకు అభినందనలు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె. ఎస్. జవహర్ రెడ్డి




పాడేరు (విజయభాను న్యూస్): జిల్లాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె. ఎస్. జవహర్ రెడ్డి స్పష్టం చేసారు. అల్లూరి సీతా రామ రాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు జిల్లాలలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి వచ్చానని పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో జిల్లా కలెక్టర్ గా సేవలందించానని రంపచోడవరం, భద్రాచలం పిఓగా సేవలందించడం వలన చింతూరు, కూనవరం, వి. ఆర్.పురం, శ్రీకాకుళం జిల్లా సీతంపేట ప్రాంతాలపై అవగాహన ఉందన్నారు. మాతా శిశు మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. పాడేరు ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్నప్పుడు కలెక్టర్ రావాలంటే చాల కష్టంగా ఉండేది, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసాక జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ స్థానికంగా అందుబాటులో ఉన్నారని చెప్పారు. పార్వతీపురం సీతంపేట ప్రాంతాల కంటే అల్లూరి సీతారామ రాజు ౖ జిల్లాలో సేవలందించం ఇబ్బంది కరంగా ఉంటుందాన్నారు.పాడేరు డివిజన్లో పని చేస్తున్న అధికారులను అభినందించారు. తాగునీటి సదుపాయాలు, రహదారుల నిర్మాణాలకు నిధలు మంజూరు చేస్తామన్నారు. హై రిస్క్ గర్భవతులను ప్రసవ సమయానికి తరలించాలని చెప్పారు. అల్లూరి సీతా రామ రాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రీ సర్వే, అటవీ హక్కుపత్రాలు పంపిణీ, గృహ నిర్మాణాలు, జల్ జీవన మిషన్లో చేపట్టిన తాగునీటి పథకాల నిర్మాణాలు, ఐసిడి ఎస్ సేవలు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు, కాఫీ తోటలు పెంపకం, మనబడి నాడు నేడులో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు, వైద్య సేవలు, కీటక జనిత వ్యాదుల నివారణ చర్యలు, సికిల్సెల్ ఎనిమియా పరీక్షలు, రహదారుల నిర్మాణాలు ఎస్ సి ఎ ( స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్) కింద మారుమూల గ్రామాలకు రోడ్ల నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో ఆపరేషన్ పరివర్తన్ కింద గంజాయి నిర్మూలనకు చేపట్టి చర్యలను వివరించారు. గంజాయి సాగు స్థానంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు, ఉద్యానవన మొక్కలు పంపిణీ చేసామని చెప్పారు. ముందుగా అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. సమావేశం అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో సి. ఎస్. మొక్కలు నాటారు. ఆతరువాత వైద్య కళాశాల నిర్మాణపు పనులు పరిశీలించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ రంప చోడవరం పి ఓ సూరజ్ గనోరే, సీతంపేట పి ఓ కల్పనా కుమారి, పార్వతీపురం పి ఓ సి . విష్ణు చరణ్ రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, అల్లూరి సీతా రామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా అధికారు తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ ను తప్పుదారి పట్టించి అవినీతికి పాల్పడ్డ చంద్రబాబు

**- స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు చేసిన అవినీతిని ఎండగట్టిన కె.కె రాజు**



సీతమ్మధార (విజయభాను న్యూస్) :గత టీడీపీ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రిగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కేబినెట్‌ను తప్పుదారి పట్టించి అవినీతికి పాల్పడ్డాడని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆరోపించారు.ఈ మేరకు శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ చంద్రబాబు జూన్ 2014లో అధికారం చేపట్టిన 2 నెలలకే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంకు ఊపిరి పోసారని అన్నారు. ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ. 3,356 కోట్లని, ఇందులో ప్రభుత్వ వాటా 10 శాతం అని, 90 శాతం సీమెన్స్ పెట్టుకుంటుందని చెప్పారు. అంటే దాదాపుగా రూ.3 వేల కోట్ల రూపాయలు సీమెన్స్ ఇస్తుందని చెప్పారు. తమకు తాముగా తయారుచేసుకున్న అంచనా వ్యయాన్నే డీపీఆర్‌గా చూపిస్తూ స్కిల్‌డెవల్‌మెంట్ నుంచి నోట్ పెట్టించారు. ఇక ప్రభుత్వంలో సెక్రటరీ స్థాయి, ఆపైస్థాయి అన్నింటినీ ఓవర్‌రూల్ చేస్తూ కేబినెట్లోకి ఈనోట్‌ను తీసుకొచ్చారు. అదీ ఒక స్పెషల్ ఐటెంగా. కేబినెట్లోకి అలా రావడం, వెంటనే దానికి ఓకే చెప్పడం, తర్వాత జీవో విడుదల కావడం... అన్నీ ఆగమేఘాలమీద జరిగిపోయాయని ఆరోపించారు. ఈ విషయమై

2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు చేసిన ఐటీ రికార్డ్ లలో చూపించకుండా చేసిన అవినీతి గురించి గత నెల ఆగస్టు 4వ తేదీన ఐటీ శాఖ ఒక ప్రొసీజర్ ప్రకారం షోకాజు నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఈ స్కామ్ లో సుమారు 118కోట్ల 98 లక్షలు పైబడి అవినీతి జరిగినట్లు అందులో వివరించడం జరిగిందని అన్నారు. ఇది కూడ ఒక ఆర్థిక సంవత్సరంలో మాత్రమేనని, అదీ రెండు కంపెనీలతో జరిగిన అవినీతి మాత్రమేనని ఇలా ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలమంతా ఇంకా ఎంత అవినీతి జరిగి ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవచ్చని ఆయన విమర్శించారు. ఇంత జరుగుతున్న 40 సంవత్సరాలు రాజకీయ జీవితం అని చెప్పుకునే చంద్రబాబు కనీసం అవినీతి గురించి ప్రస్తావించకుండా ఇది ఈ ప్రభుత్వ కుట్రని ఆరోపించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,స్టాండింగ్ కమిటీ మెంబర్లు చల్లా రజిని,కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,ఆళ్ల లీలావతి,శ్రీనివాసరావు,పి.ఉషశ్రీ,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలి,వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలి రవి,సీనియర్ నాయకులు కిరణ్ రాజు,అమర్ రెడ్డి,అంబటి శైలేష్, బి.గోవింద్, కె.చిన్నా,కృపా,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం సాధించిన భారత్

న్యూఢిల్లీ: ఢిల్లీ వేదికగా జరుగుతున్న జీ20 సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన ఢిల్లీ డిక్లరేషన్‌కి సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని జీ20 నిర్వాహక బృందం ప్రతినిధి అమితాబ్ కాంత్ ఎక్స్(ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. డిక్లరేషన్‌లో భాగంగా రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన అంశంపై కొంత మేర భేదాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ చివరకు సభ్యులు ఏకాభిప్రాయం తెలిపి డిక్లరేషన్‌ని స్వాగతించారు. ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరుగుతున్న జీ20 సదస్సులో ప్రెసిడెన్సీ హోదాలో భారత్ అపూర్వ ఘట్టాన్ని ఆవిష్కరించింది. సదస్సులో ప్రధాని చేసిన కీలక ప్రకటనకు సభ్య దేశాలు ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రకటిస్తూ.. అందరికీ ఒక శుభవార్త, నిర్వాహక బృందం సమిష్టి కృషి ఫలితంగా న్యూ ఢిల్లీ డిక్లరేషన్ విషయంలో సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. ఈ సందర్భంగా ఈ డిక్లరేషన్‌ని ఆమోదం పొందినట్లు ప్రకటిస్తున్నాను. దీని కోసం విశేష కృషి చేసిన నిర్వాహక అధికారులకు, మంత్రులకు కృత్జతలు తెలియజేస్తున్నానని అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com